సాక్షి 24|7

కర్నూలు

శనివారం 19-8-2017

నేడు జగన్ రోడ్‌షో సాగేదిలా..

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం 11వ రోజు రోడ్‌షో పట్టణంలోని సంజీవనగర్ రామాలయం నుంచి చేపట్టనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి తెలిపారు. అక్కడి నుంచి శాంతినికేతన్ స్కూల్, శేషయ్య చికెన్‌సెంటర్ వీధి నుంచి శౌరిరెడ్డి ఆసుపత్రి వరకు.. అక్కడి నుంచి బయటిపేట, పెద్దబండ సత్రం మీదుగా తల్లిపీరు వీధిలోకి రోడ్‌షో ప్రవేశిస్తుందన్నారు. తిరిగి అక్కడి నుంచి డాక్టర్ రామిరెడ్డి ఆసుపత్రి, నీలివీధి, రేణుక ఎల్లమ్మ దేవాలయం మీదుగా మెయిన్ బజారు వరకు కొనసాగుతుందన్నారు. మెయిన్ బజార్‌లో ప్రసంగం అనంతరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, పప్పులబట్టీ బజారు మీదుగా తెలుగు పేట వరకు రోడ్‌షో నిర్వహించి అక్కడ ప్రసంగిస్తారని తెలిపారు.



నంద్యాల రోడ్‌షోలో అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి

పదో రోజూ.. అదే హోరు

- జగనన్న రోడ్‌షోకు పోటెత్తిన జనం
- అడుగడుగునా మహిళల నీరాజనాలు
- 2 కి.మీ. రోడ్‌షోకు పది గంటలు
- చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలపై జననేత మండిపాటు

సాక్షి బృందం, నంద్యాల :

నంద్యాల పట్టణంలో జగనన్న రోడ్‌షోలకు జనం పోటెత్తుతూనే ఉన్నారు. పదో రోజు శుక్రవారం కూడా అశేషసంఖ్యలో తరలివచ్చారు. అడుగడుగునా ఆత్మీయ స్వాగతం పలికారు. దారి పొడవునా గజమాలలు, వీర తిలకం దిద్దుతూ మహిళలు హారతులిచ్చారు. జగనన్న సెల్ఫీ కోసం యువకులు పోటీ పడ్డారు. దీంతో మొత్తం రెండు కి.మీ. రోడ్‌షోకు పది గంటల సమయం పట్టింది. దేవనగర్ ప్రాంతంలో జగనన్న కోసం గంటల తరబడి వేచివుండి.. ఆయన్ను చూశాకే జనం వెళ్లారు. ఒక్క సాయిబాబానగర్‌లోనే రోడ్‌షో నాలుగు గంటల పాటు సాగింది. ప్రతి వీధి అభిమానులతో కిక్కిరిసింది. రోడ్‌షో ఉదయం 9.30గంటలకు సాయిబాబానగర్ ఆర్చి సెంటర్ నుంచి ప్రారంభమైంది. దేవనగర్ క్రాస్‌రోడ్, వెంకటేశ్వర స్టోర్, పార్కురోడ్ సెంటర్, నాగులకట్ట సెంటర్, దేవనగర్ సెంటర్ మీదుగా నూరాని మసీదుసెంటర్ వరకు సాగింది.

అడుగడుగునా ఆహ్వానాలు

జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రోడ్‌షోలో ప్రజలు అడుగడుగునా తమ ఇళ్లలోకి రావాలంటూ ఆహ్వానించారు. సాయిబాబానగర్‌లో గుడ్‌డే స్కూల్ కరస్పాండెంట్ రసూల్ అబ్దుల్‌ఖాన్ తన ఇంట్లోకి ఆహ్వానించారు. జగన్ ఇంట్లోకి చేరగానే..ముస్లిం మత పెద్దలు దువా చేశారు. అనంతరం కరస్పాండెంట్ రసూల్ అబ్దుల్ ఖాన్ మాట్లాడుతూ

మిగతా 2వ పేజీలో ▶

యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘన

- బహిరంగంగానే హామీలిస్తున్న మంత్రులు
- విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బు పంపిణీ
- ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన మంత్రి గంటా
- పోలీసులను వాడుకుంటున్న టీడీపీ నాయకులు



డబ్బు పంచడానికి పేర్లు నమోదు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

2లో ▶

యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘన



ఉపాధ్యాయుల సమావేశానికి హాజరైన మంత్రి గంటా శ్రీనివాసరావు

నంద్యాల : అధికార పార్టీ నాయకులు ఎన్నికల కోడ్‌ను ఏమాత్రమూ ఖాతరు చేయడం లేదు. ఉప ఎన్నికలో ఓటమిని తప్పించుకోవడానికి అందుబాటులో ఉన్న అన్ని అడ్డదారులనూ ఎంచుకుంటున్నారు. మంత్రులైతే ఓట్ల కోసం ప్రజలు ఏమడిగినా చేసేస్తామని బహిరంగంగానే హామీలు ఇచ్చేస్తున్నారు. వారు ప్రచారానికి మూడు వాహనాలతో మాత్రమే వెళ్లాల్సి ఉండగా.. కోడ్‌ను ఉల్లంఘిస్తూ భారీ కాన్వాయ్‌తో బయలుదేరుతున్నారు. ఇక టీడీపీ నాయకులు పబ్లిక్‌గానే ఓటుకు రూ.2 వేల చొప్పున పంచుతున్నారు. వారివైపు పోలీసులు కన్నెత్తి కూడా చూడటం లేదు. అదే వైఎస్సార్‌సీపీ నాయకుల ఇళ్లలో మాత్రం అణువణువూ శోధిస్తున్నారు. ఇళ్లలోనే కాకుండా నంద్యాల పట్టణంలోని వార్డుల్లో ఏర్పాటు చేసిన పార్టీ ఎన్నికల కార్యాలయాలలోనూ విస్తృతంగా సోదాలు చేస్తున్నారు. అంతటితో ఆగకుండా వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్‌లు బైక్‌లపై వెళ్తుంటే..వారి వాహనాలను ఆపి మరీ తనిఖీలు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులను పదేపదే టార్గెట్ చేస్తున్న పోలీసులు.. ఇంత వరకు ఒక్క టీడీపీ నాయకుడి ఇంటిలోనూ సోదాలు చేయకపోవడం గమనార్హం. అధికార పార్టీ నాయకుల ఒత్తిడితోనే వైఎస్సార్‌సీపీ నాయకులను టార్గెట్ చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మంత్రులు ప్రచారానికి భారీ కాన్వాయ్‌తో వెళ్తున్నారు. శుక్రవారం మంత్రి అఖిలప్రియ సాయిబాబానగర్‌లో భారీ కాన్వాయ్‌తో వెళ్లి ప్రచారం చేశారు. అక్కడ ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయినా పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించారు. ఇక టీడీపీ నాయకులు నోట్ల కట్టలతో ఇంటింటికీ వెళ్లి డబ్బు పంచుతున్నా వారి వైపు కన్నెత్తి కూడా చూడటంలేదు. ఇన్ని రోజులు నంద్యాలకు దూరంగా ఉన్న మంత్రి గంటా శ్రీనివాసరావు శుక్రవారం ఇక్కడికి వచ్చారు. వచ్చీ రాగానే తన శాఖ కిందకు వచ్చే ప్రభుత్వ, ప్రయివేటు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ టీడీపీకి ఓటు వేయాలని బహిరంగంగానే కోరారు. అలాగే కొందరు ఉపాధ్యాయ నేతలతోనూ ఇదే విషయం చెప్పించారు. ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ గెలుస్తుందని సర్వేలు స్పష్టం చేస్తుండడంతో మంత్రులు , టీడీపీ ఎమ్మెల్యేలు ఆందోళనకు గురై ఎన్నికల కోడ్‌ను సైతం బేఖాతరు చేసి బరి తెగిస్తున్నారు. ఏమి చేసైనా గెలవాలన్న ధోరణితో ముందుకెళ్తున్నారు.

చంద్రబాబును చిత్తుగా ఓడించండి

- అభిమానులను కొట్టి బాలయ్య అహంకారాన్ని చాటుకున్నాడు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా

నంద్యాల రూరల్:

గజినీలాంటి చంద్రబాబును నంద్యాల ఉప ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా పిలుపునిచ్చారు. శుక్రవారం వైఎస్సార్‌నగర్, నందమూరినగర్, రాయమాల్పురం, మునగాల, పులిమద్ది, భీమవరం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే రోజా రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ.. మూడున్నరేళ్ల పాలనలో నంద్యాల అభివృద్ధిని విస్మరించిన చంద్రబాబు ఉప ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అభివృద్ధి జపం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. మనసున్న మారాజు వైఎస్సార్ అయితే మనసులేని నాయకుడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా మంత్రులు, ఎమ్మెల్యేలు నంద్యాలలో తిష్ట వేసి ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని విమర్శించారు. అభిమానులను కొట్టి బాలకృష్ణ తన అహంకారాన్ని చాటుకున్నారన్నారు. రాష్ట్ర రాజకీయాన్ని మార్చే అవకాశం నంద్యాల ఓటర్లకు దక్కిందని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూసుకునేందుకు ఈ ఎన్నికలు కీలకమన్నారు. శిల్పామోహన్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ఈ ప్రచారంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ శైలజారెడ్డి, పద్మజారెడ్డి, డాక్టర్ శశికళరెడ్డి, కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌నగర్ నాయకులు నాగేశ్వరరాజు, ఇలియాస్, రసూల్, కుమార్, సుగుణమ్మ, దావీద్, రమేష్‌రెడ్డి, రమణ, రామాల్పురం ప్రభాకర్, శ్రీనివాసులు, మహబూబ్‌బాషా, దేవానందం, చిట్టిబాబు, ప్రేమ్‌కుమార్, దేవదాసు, మునగాల సర్పంచ్ రామచంద్రారెడ్డి, పులిమద్ది మాజీ సర్పంచ్ నతానియేల్, తిరుపాల్‌రెడ్డి, భీమవరం వైఎస్సార్‌సీపీ నాయకులు గోపవరం పార్థసారథిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గోకుల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్‌షోలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే రోజా

‘ఓటమికి టీడీపీ సిద్ధమైంది’

నంద్యాలవ్యవసాయం: నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమికి అధికార పార్టీ నాయకులు మానసికంగా సిద్ధమైపోయారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పార్థసారథి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు తన కేబినెట్‌లో ఒక్క ముస్లింకు కూడా స్థానం కల్పించలేదని గుర్తు చేశారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మైనార్టీలను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారని, అయితే ఆయన చేసిన అవమానాన్ని ముస్లింలు మరిచి పోలేదన్నారు. కోట్ల రూపాయల ముడుపులు చెల్లించిన వారికే ఎమ్మెల్సీ, మంత్రి, నామినేటెడ్ పదవులు కట్టబెట్టారని విమర్శించారు. తన రాజకీయ అవసరాల కోసం ఎవరినైనా అనగదొక్కడం చంద్రబాబు నైజమని, ఆయన నిర్ణయాలపై టీడీపీ నాయకులే కినుక వహిస్తున్నారన్నారన్నారు. ఓటమి భయంతోనే నంద్యాల ప్రజలను హింసిస్తున్నారని, వైఎస్సార్‌సీపీ నేతలపై బైండోవర్ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీకి సహకరించిన దళితుడు బాలస్వామి ఇంటిపై పోలీసులతో దాడి చేయించారని, హుసేన్ ఇంటిపై దాడి చేయించి డబ్బు సీజ్ చేశారన్నారు. ఇలాంటి వారికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ఓటర్లు భయపడాల్సిన అవసరం లేదని, అందరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిలారి రోశయ్య, అవుకు శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

రూ. 8.27 లక్షల
నగదు స్వాధీనం

నంద్యాల: ఉప ఎన్నికల్లో భాగంగా పోలీసులు నిర్వహించిన సోదాల్లో శుక్రవారం రూ. 8.27 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు. వన్‌టౌన్ పరిధిలో డబ్బులు పంచుతున్న 23 మందిని అదుపులోకి తీసుకుని రూ. 4.02 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అయ్యలూరు గ్రామంలో ఐదుగురిని అదుపులోకి తీసుకుని రూ. 18వేలు, చాపిరేవులలో ముగ్గురి వద్ద నుంచి రూ. 25వేలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే చెక్‌పోస్టు తనిఖీల్లో నవీన్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తి నుంచి రూ. 1.40 లక్షలు, అయ్యలూరు చెక్ పోస్టు వద్ద నాగేంద్రకుమార్ నుంచి రూ. 1.40 లక్షలు, తణుకుకు చెందిన సత్యనారాయణ వద్ద నుంచి రూ. 1.02 లక్షలు స్వాధీనం చేసుకుని ఎన్నికల అధికారులకు అప్పగించినట్లు తాలుకా ఎస్ఐ రమేష్‌బాబు చెప్పారు. పంచనామా అనంతరం ఆధారాలు చూపించి నగదును తీసుకెళ్లవచ్చన్నారు.

పదో రోజూ..అదే హోరు

► మొదటి పేజీ తరువాయి

‘మీ నాన్న, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించడం వల్ల ఎన్నో కుటుంబాలు అభివృద్ధి చెందాయ’ని తెలిపారు. ముస్లిం మైనార్టీల్లో ఎన్నో పేద కుటుంబాలు ఉన్నాయని, వైఎస్ లాగా మీరు కూడా ముస్లింల అభ్యున్నతికి మంచి పథకాలను ప్రవేశపెట్టాలని కోరారు. ఇందుకు జననేత స్పందిస్తూ దేవుని దయతో సంతోషంగా చేద్దామన్నారు. అదే నగర్‌లో మద్దమ్మ అనే మహిళ జగనన్నను ఆప్యాయంగా పలకరించింది. ‘జాగ్రత్తమ్మా..’ అంటూ చెప్పడంతో ఆమె ఎంతగానో పొంగిపోయింది. శ్రీగణేష్ బ్రాహ్మణ టిఫిన్ సెంటర్ నిర్వాహకుడి కుటుంబ సభ్యులు జగనన్నకు వారి ఇంటి వద్ద వీరతిలకం దిద్దారు. అలాగే ఇంట్లోకి ఆహ్వానించారు. వారిని ఆప్యాయంగా పలకరించడంతో మురిసిపోయారు. రిటైర్డు ఉపాధ్యాయుడు, పింఛన్‌దారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ రంగనాయకులు తమ ఇంటి వద్ద హారతులిచ్చి.. వీరతిలకం దిద్ది.. పూలమాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక హోదా ఎంతో మంది నిరుద్యోగులకు ప్రాణమని, అది సాధించాలంటే మీ ఒక్కరితోనే సాధ్యమని రంగనాయకులు చెప్పడంతో ‘దేవున్ని ప్రార్థిద్దాం.. ఆయన్నే చూస్తాడ’ని జగన్ అన్నారు. శ్యామల, ఇమాంబీ, ప్రదీప్, రమా, మానికలు సెల్ఫీలు తీసుకొని సంబరపడ్డారు. దేవనగర్‌లో ప్రవీణ్, కుసుమ దంపతులు తమ ఇంట్లోకి రావాలని ఆహ్వానించడంతో జగన్ వెళ్లి ఇంట్లో కాసేపు కూర్చొన్నారు. ‘వస్తానమ్మా’ అంటూ బయటకు రావడంతో ఆ దంపతులు ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఇలా పలు కుటుంబాల వారు ఆప్యాయతతో జననేతను ఇళ్లలోకి ఆహ్వానించారు.

సెల్ఫీ కోసం పోటీ పడ్డ యువకులు

జగన్ రోడ్‌షోలో ముఖ్యంగా యువకులు సెల్ఫీకోసం పోటీ పడ్డారు. అన్ని కాలనీల్లో యువకులు, యువతులు, మహిళలు పెద్దసంఖ్యలో సెల్ఫీలు తీసుకుంటూ, తమ అభిమాన నేత జగన్‌కు పూలమాలలు వేస్తూ, రాఖీలు కట్టి సంబరపడ్డారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు బంగారయ్య, రామునాయక్, సంజీవరాయుడు, నరసింహులు జగన్‌ను కలిసి సెల్ఫీ తీసుకొని ఉప్పొంగిపోయారు. దేవనగర్‌కు చెందిన మల్లిక అనే మహిళ నెల రోజుల చిన్నారిని జగన్ చేతికి అందించడంతో ‘చిట్టితల్లి’ అంటూ సంబోధించారు. ఆమె పొంగిపోతూ తన కుమార్తెకు ఇంకా పేరు పెట్టలేదని, జగనన్న చిట్టితల్లి అని పిలిచారని, అదే పేరు పెడతామంటూ ఆనందంగా చెప్పింది. కరిష్మా అనే మహిళ జగన్‌ను కలిసి.. సెల్‌లో నుంచి వీడియో కాల్ చేసి గిద్దలూరులో ఉన్న తన భర్త హుసేన్‌తో మాట్లాడించింది. తాను మీ అభిమానినంటూ హుసేన్ పేర్కొనడంతో ‘హాయ్.. హాయ్..’ అంటూ జగన్ ఆప్యాయంగా పలకరించారు. దేవనగర్‌లో 80 ఏళ్ల పర్వీన్‌బీ(80)ని జగన్ కలిసి ‘బాగున్నావా’ అని పలకరించారు. దువా చేయమని చెప్పడంతో ఆమె ఆనందంగా పొంగిపోయింది.

నేనడుగుతా.. సమాధానం మీరే చెప్పాలి

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన రోడ్‌షోలో భాగంగా సాయిబాబానగర్, నూరానుమసీదు వద్ద ప్రసంగించే సమయంలో ‘నేనే అడుగుతాను. మీరు అవునా.. కాదా’ అంటూ సమాధానం ఇవ్వాలని జగన్ కోరారు. మహిళలకు రుణమాఫీ జరిగిందా అంటూ జగన్ అడగ్గా.. ‘లేదు.. లేదు’ అంటూ సమాధానం ఇచ్చారు. చౌక డిపోలో తొమ్మిది సరుకులు అందుతున్నాయా అనగా.. లేదంటూ చెప్పారు. నిరుద్యోగ భృతి, రుణమాఫీ, పక్కాగృహాలు తదితర అన్ని విషయాలపై జనం నుంచి ఇదేవిధమైన సమాధానం వచ్చింది. వారు రెండు చేతులు ఊపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దు

చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మవద్దని, ధర్మం, న్యాయం వైపు ఓటర్లు తీర్పు ఇవ్వాలని ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. నంద్యాల అభివృద్ధి తనకు వదిలి వేయాలని, పులివెందుల తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని భరోసా ఇచ్చారు. వాల్మీకుల రిజర్వేషన్ విషయంపైె తాను పోరాడుతానని, ఈ విషయం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉంటుందని చెప్పారు. ఎస్టీలుగా చేసే విషయంపై తాను అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ దేశం సులోచన, దేవనగర్ బాషా, ప్రభాకర్, జక్కల ఆదిశేషు, చంద్రశేఖర్, శంకర్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.



దేవనగర్‌లో జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న ముస్లిం యువతి

చావు రాజకీయాలు చేస్తున్నారు

- టీడీపీ నాయకులపై శిల్పా మోహన్‌రెడ్డి ధ్వజం
- వైఎస్‌ జగన్‌ రోడ్‌షోలో ప్రసంగం

సాక్షి బృందం నంద్యాల: టీడీపీ నాయకులు చావు రాజకీయాలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి అన్నారు. నంద్యాల సాయిబాబానగర్‌లో శుక్రవారం వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డి నిర్వహించిన రోడ్‌షోలో శిల్పా ప్రసంగించారు. 'ఈ నెల 23న ఉప ఎన్నికల పోలింగ్‌ ఉంది. గత ఎన్నికల్లో వారం పాటు సిటీ కేబుల్‌లో శోభానాగిరెడ్డి మరణానికి సంబంధించిన ఘటనలు చూపించారు. ఈ కారణంగా అప్పటి ఎన్నికల్లో ఓడిపోయినా, తిరిగి అదే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పుడు కూడా చనిపోయిన భూమానాగిరెడ్డి, శోభానాగిరెడ్డిని టీవీల్లో చూపుతూ చావు రాజకీయాలతో మీ ముందుకు వస్తున్నారు. ఈ సమయంలోనే అక్కా చెల్లెమ్మలు, అన్నలు, తమ్ముళ్లు విజ్ఞత ప్రదర్శించి ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేయండి. 2019లో జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడానికి నంద్యాల ఎన్నికలే నాంది కావాలి' అని పిలుపునిచ్చారు. 'వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సభలు, రోడ్‌షోలకు మహిళలను రానివ్వకుండా రూ.300 నుంచి రూ.500 వరకు డబ్బు చెల్లించి అడ్డుకుంటున్నారు. సభలు జయప్రదం కాకూడదని ఇలా చేస్తున్నారు. అయినా లెక్క చేయకుండా జగన్‌మోహన్‌రెడ్డిపై, నాపై అభిమానంతో ఎంతో మంది తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ బలాన్ని ఎదుర్కోలేక టీడీపీ కుల, మత రాజకీయాల చేస్తోంది. నా పేరు ప్రతిష్టలు కూడా దెబ్బతీసేలా ఆరోపణలు చేస్తున్నారు. ఎవరినీ ఒక్క మాట కూడా అనకున్నా ఏవేవో అన్నట్లు చిత్రీకరిస్తున్నారు' అని శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. '20ఏళ్లుగా పేదల సంక్షేమం కోసం శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో పైసా తీసుకోకుండా గ్రామాలు, పట్టణంలో మినరల్‌ వాటర్‌ ప్లాంట్లు ఏర్పాటు చేశాం. ఉచితంగా మినరల్‌ వాటర్‌ సరఫరా చేస్తున్నాం. వడ్డీలేకుండా, పావలా వడ్డీతో రుణాలు ఇస్తున్నాం. సూపర్‌ మార్కెట్‌లో సరుకులు అందిస్తున్నాం. ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ప్రజలకు సేవ చేస్తున్నాం. వ్యాపారంగానీ, బ్రాందీ షాపులు కాని, పర్సెంటేజీలు గాని తీసుకోలేదు. ప్రస్తుతం టీడీపీ నాయకులు డబ్బుతో పలువురిని కొనుగోలు చేస్తున్నారు. పోలీసులతో బెదిరిస్తున్నారు. ఓటు వేయకపోతే రేషన్‌కార్డులు, పింఛన్లు పోతాయంటూ జనాన్ని బెదిరిస్తున్నారు. ఒక్కసారి రేషన్‌కార్డు, పింఛన్‌ వస్తే ఆ వివరాలు ఆన్‌లైన్‌లో ఉంటాయి. వాటి ఆధారంగా కోర్టుకు వెళ్లయినా సరే తిరిగి సాధిస్తాం. ఎవరికీ భయపడకుండా ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి' అని శిల్పా మోహన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


రోడ్‌షోలో ప్రసంగిస్తున్న శిల్పా మోహన్‌రెడ్డి, చిత్రంలో వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి

జగన్‌ చలువతోనే మంత్రి పదవి

వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చలువతోనే వైఎస్సార్‌ హయాంలో మంత్రి పదవి పొందినట్లు శిల్పా మోహన్‌రెడ్డి తెలిపారు. తాను మంత్రిగా ఉన్న సమయంలోనే దేవనగర్‌ క్రాస్‌రోడ్‌, వెంకటేశ్వర స్టోర్, పార్కురోడ్‌ సెంటర్‌, నాగులకట్ట తదితర కాలనీలను అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. ఈ కాలనీల వాసులు 2004లో మోకాళ్లలోతు గుంతలతో విద్యుత్‌ లేక పూరిగుడిసెల్లో నివసించేవారన్నారు. దీంతో వాటి అభివృద్ధికి హామీ ఇచ్చానని, ఇచ్చిన మాట మేరకు నెరవేర్చానని చెప్పారు. పీవీ నరసింహారావు, నీలం సంజీవరెడ్డి లాంటి నాయకులను గెలిపించిన ఘనత నంద్యాల ఓటర్లదని, మరోమారు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తన సోదరుడు చక్రపాణిరెడ్డి వంద రోజులు కూడా ఎమ్మెల్సీ పదవి అనుభవించకుండా రాజీనామా చేసి జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడిచారని, దమ్ముంటే వైఎస్సార్‌సీపీ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలను ఇదే తరహాలో రాజీనామా చేయించి ఎన్నికలకు సిద్ధం కావాలని సీఎం చంద్రబాబుకు సవాలు విసిరారు. రాష్ట్రంలో పేదల అభ్యున్నతి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

చంద్రబాబుకు గుణపాఠం తప్పదు


మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి

నంద్యాలరూరల్‌: అభివృద్ధి పేరుతో మరోసారి ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉప ఎన్నికల్లో గుణపాఠం తప్పదని రాయలసీమ సాగునీటి సాధన సమితి గౌరవాధ్యక్షుడు బొజ్జాదశరథరామిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం నంద్యాల శశి హోటల్‌ సమావేశ మందిరంలో నంద్యాల అభివృద్ధి, సాగు, తాగునీటిపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన సీమ జిల్లాలను అభివృద్ధి చేయాల్సిన సీఎం.. రాజకీయ స్వార్థంతో విస్మరించారన్నారు. కేసీ కెనాల్‌ పరిరక్షణకు గుండ్రేవుల రిజర్వాయర్‌ నిర్మించాలని, కేసీ కెనాల్‌కు 10 టీఎంసీల వాటా కొనసాగించాలని, శ్రీశైలం డ్యాం కనీస నీటి మట్టం కొనసాగించాలని డిమాండ్‌ చేశారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, జేడీ శీలం మాట్లాడుతూ కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో చంద్రబాబు విఫలమయ్యారన్నారు. నవరతం పార్టీ అభ్యర్థి సుబ్రమణ్యం, నాయకులు ఏర్వ రామచంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, వెన్నా భోగిరెడ్డి, వంగాల సిద్దారెడ్డి, సోమశేఖరశర్మ, ఉమామహేశ్వరరెడ్డి, జాన్‌బార్నబాస్‌ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును నిలదీయండి

– వాల్మీకులకు వీఆర్‌పీఎస్‌ రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు


సుభాష్‌ చంద్రబోస్‌

కర్నూలు(అర్బన్‌): వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని చెప్పి మోసం చేస్తున్న సీఎం చంద్రబాబును నంద్యాల ప్రాంత వాల్మీకులు నిలదీయాలని వాల్మీకి రిజర్వేషన్‌ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎం సుభాష్‌ చంద్రబోస్‌ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కర్నూలులో విలేకరులతో మాట్లాడుతూ గడచిన శాసనసభ సాధారణ ఎన్నికల సందర్భంగా రాయలసీమలో జరిగిన బహిరంగసభల్లో .. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేరుస్తామని ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా అనేక సందర్భాల్లో ఈ అంశం గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లినా మాద్దాం, చేద్దాం అనే ధోరణి ప్రదర్శించారే తప్ప కార్యాచరణ ప్రకటించలేదన్నారు. తొలి అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్‌ ప్రసంగంలో వాల్మీకుల రిజర్వేషన్‌ అంశానికి చోటు దక్కినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఉద్యమాలు ఉధృతం చేస్తామనే సందర్భాల్లో మాత్రం సీఎం.. ఏదో ఒక హామీ ఇచ్చి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం ఉప ఎన్నికల సందర్భంగా ఈ నెల 19, 20 తేదీల్లో నంద్యాల పర్యటనకు వస్తున్న చంద్రబాబును వాల్మీకులు ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. స్పష్టమైన హామీ ఇవ్వకపోతే టీడీపీకి తగిన బుద్ధి చెప్పాలని సుభాష్‌ కోరారు.

ఆర్యవైశ్య ఆత్మీయ సభను జయప్రదం చేయండి

నంద్యాల విద్య : నంద్యాల మున్సిపల్‌ టౌన్‌ హాలులో శనివారం ఉదయం నిర్వహించతలపెట్టిన ఆర్యవైశ్య నేతల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని సిద్దిపేట వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు తడక జగదీశ్వర గుప్తా, ఆర్యవైశ్య సంఘంనాయకులు వెల్లంపల్లి శ్రీనివాస్‌, ఆత్మూరి ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే ఆత్మీయ సభలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్‌ మోహన్‌రెడ్డి పాల్గొంటారన్నారు. 3వ తేదీ నంద్యాల బహిరంగ సభలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్‌ ఏర్పాటుకు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇవ్వడంపై ఆర్యవైశ్య సంఘీయులంతా హర్షం వ్యక్తం చేశారన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న ఆత్మీయ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్యవైశ్య ప్రముఖులు

బాబు మంత్రాలకు చింతకాయలు రాలవు


ఓటు అడుగుతున్న ఎంపీ వరప్రసాద్‌

నంద్యాల అర్బన్‌: బాబు మంత్రాలకు చింతకాయలు రాలవని తిరుపతి ఎంపీ వరప్రసాద్‌ ఎద్దేవా చేశారు. శిల్పామోహన్‌రెడ్డి గెలుపును కోరుతూ శుక్రవారం ఆయన పట్టణంలోని 32వ వార్డు జ్ఞానాపురం, విశ్వాసపురాల్లో వార్డు ఇన్‌చార్జిలు మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ, పాంషావలి, వైఎస్‌ సునిల్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వరప్రసాద్‌ మాట్లాడుతూ మూడున్నరేళ్లుగా నంద్యాల అభివృద్ధిని పట్టించుకోని చంద్రబాబు ఉప ఎన్నిక గెలుపు కోసం అభివృద్ధి మంత్రాన్ని జపిస్తే ఓట్లు పడుతాయనుకోవడం అవివేకమన్నారు. పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల ప్రచారానికి వస్తున్న ఆదరణతో టీడీపీ నాయకుల్లో వణుకు మొదలైందన్నారు. బాబు సర్వేల్లో ఓటమి తప్పదని తేలడంతో టీడీపీ నాయకుల్లో ఆందోళన మొదలైందన్నారు. మేరుగా నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు అంటే చులకన భావాన్ని ప్రదర్శిస్తున్న ప్రభుత్వ పెద్దల చెంప చెల్లుమనే తీర్పును నంద్యాల ఓటర్లు ఇవ్వాలని కోరారు.

వైఎస్సార్‌ను ముస్లింలు మరువరు


ముస్లింలతో ఎమ్మెల్యేలు ముస్తఫా, అంజాద్‌బాషా, విశ్వేశ్వరరెడ్డి

నంద్యాల అర్బన్‌: దివంగత నేత వైఎస్‌ రాజశేఖర్‌రెడ్డి సేవలను ముస్లింలు మరువరని ఎమ్మెల్యేలు ముస్తఫా, అంజాద్‌బాషా, విశ్వేశ్వరరెడ్డి, నదీం అహమ్మద్‌ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా 15వ వార్డు మసీదు సమీపంలో స్థానిక ముస్లింలను శుక్రవారం కలిశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డిని గెలిపించేందుకు ఫ్యాన్‌గుర్తుకు ఓటేయ్యాలన్నారు. ముస్లింలకు మొదటి సారిగా రిజర్వేషన్లు కల్పించిన ఘనత వైఎస్‌ రాజశేఖర్‌రెడ్డికి దక్కిందన్నారు. అదే విధంగా 2014లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్రంలో నాలుగు అసెంబ్లీ స్థానాలు కేటాయించిందన్నారు. టీడీపీ రాయలసీమ వ్యాప్తంగా ఏ ఒక్క అసెంబ్లీ స్థానాన్ని ముస్లిం లకు కేటాయించకుండా మంత్రి వర్గంలో ముస్లింలకు చోటు లేకుండా చేశారన్నారు. ముస్లింలు వైఎస్సార్‌సీపీని ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు.

సీజ్డ్‌ నగదు విడుదలకు ప్రత్యేక కమిటీ

- కమిటీ సభ్యులుగా జిల్లా ఆడిట్‌ ఆఫీసర్‌, ట్రెజరీ డీడీ, జెడ్పీ సీఈఓ
- తొలుత నారాయణరావుకు చెందిన రూ.1,09,500 విడుదలకు ఉత్తర్వులు


సమావేశంలో చర్చిస్తున్న కమిటీ సభ్యులు

కర్నూలు(అగ్రికల్చర్‌): ఉప ఎన్నిక నేపథ్యంలో ఇటు నంద్యాల నియోజకవర్గం, అటు జిల్లా సరిహద్దుల్లో స్వాధీనం చేసుకున్న నగదుకు తగిన ఆధారాలు చూపితే విడుదల చేసేందుకు జిల్లా కలెక్టర్‌ ఎస్‌.సత్యనారాయణ, రిటర్నింగ్‌ అధికారి ప్రసన్న వెంకటేష్‌ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జిల్లా ఆడిట్‌ అధికారి శ్యామలజ్యోతి, జిల్లా ట్రెజరీ ఉప సంచాలకులు పార్వతి, జిల్లా పరిషత్‌ సీఈఓ ఈశ్వర్‌ సభ్యులుగా ఉంటారు. గురువారం వరకు రూ.35,14,460 స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదును నంద్యాల సబ్‌ ట్రెజరీలో డిపాజిట్‌ చేశారు. అయితే విద్య, వ్యాపారం, ఇతర అవసరాల కోసం తీసుకెళ్తున్న నగదును సీజ్‌ చేయడంపై ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌, జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ ఆ నగదును తిరిగి అప్పగించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు.

కమిటీ తొలి సమావేశం..

సీజ్‌ నగదు విడుదలకు ఏర్పాటైన కమిటీ సభ్యులు శుక్రవారం తొలిసారిగా సమావేశమయ్యారు. కర్నూలుకు చెందిన కె.నారాయణరావు కోడ్‌ అమలులోకి వచ్చిన తర్వాత ఇంట్లో నగదు పెట్టలేక జేబులో రూ.1,09,500 పెట్టుకొని గిద్దలూరు వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి కర్నూలు వస్తుండగా అయ్యలూరు మెట్టవద్ద చెక్‌పోస్టులో నగదును పోలీసులు సీజ్‌ చేశారు. బ్యాంకాక్‌ వెళ్లడానికి స్నేహితుడి దగ్గర అప్పు తీసుకున్నానని, ఫ్లైట్‌ టికెట్‌ కూడా బుక్‌ చేసినట్లు ఆధారాలతో కమిటీకి వినతి పత్రం సమర్పించారు. వీటిని పరిశీలించిన కమిటీ సభ్యులు సీజ్‌ చేసిన నగదును తిరిగి అప్పగించేందుకు ఉత్తర్వులు ఇచ్చారు. సీజ్‌ చేసిన మొత్తానికి తగిన ఆధారాలు, డాక్యుమెంట్లు చూపితే విడుదల చేస్తామని కమిటీ సభ్యులు శ్యామలజ్యోతి, పార్వతి తెలిపారు.

బలిజలను మళ్లీ మోసగించే కుట్ర

- ప్రజా తీర్పుతో చంద్రబాబు గూబ పగలాలి
- కాపుల సంక్షేమానికి వైఎస్సార్ పెద్దపీట
- బలిజల ఆత్మీయ సమావేశంలో వక్తలు

సాక్షి బృందం, నంద్యాల:

నంద్యాల ఉప ఎన్నిక, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాపులను మళ్లీ మోసం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుట్ర పన్నుతున్నారని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ ఆళ్లనాని విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ టౌన్‌హాల్‌లో బలిజల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు కాపులను బీసీల్లో చేర్చుతానని, కాపు సంక్షేమానికి ప్రతిఏటా రూ. 1000 కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి రాగానే ఆ హామీని తుంగలో తొక్కారన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని కాపు ఉద్యమ నేత మద్రగడ పద్మనాభం ఆందోళనలకు దిగితే ఉద్యమాన్ని అణచి వేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల విజయవాడలో టీడీపీకి తొత్తులుగా ఉన్న నాయకులతో కాపుల ఆత్మీయ సమావేశం నిర్వహించి కాపులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని వారితో చెప్పించారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాపు సంక్షేమానికి ఎంతో కృషి చేశారన్నారు. అదేబాటలో ఆయన తనయుడు వైఎస్ జగన్ కాపులకు అంతే ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, కిల్లారి వెంకట రోషయ్య, దుర్గేష్, స్థానిక బలిజ సంఘం నాయకులు సిద్ధం శివరాం, కై లాస్‌నాథ్, బొజ్జయ్య, రంగయ్య, రాజగోపాల్, రామ కృష్ణ, రంగనాయకులకు, శ్రీనివాసులు, గిరిబాబు, శేఖర్, రాముడు, నారాయణ, పాల్గొన్నారు.


వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గజమాల వేస్తున్న బలిజ సంఘం నాయకులు

బలిజలు నా వెంటే:



2004, 2009, 2014 ఎన్నికల్లో బలిజలు నాకు అండగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో కూడా తనను ఆశీర్వదిస్తున్నారు. గతంలోనే నేను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో కౌన్సిల్, మార్కెట్‌యార్డు చైర్మన్ పదవులు బలిజలకు ఇచ్చి గౌరవించాను. బలిజల్లో నిరుపేదలు, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడ్డారు. నిత్యం వారి వెంట ఉండి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను.

– శిల్పా మోహన్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి

ఫ్యాన్ గాలికి సైకిల్ కొట్టుకుపోవాలి



నంద్యాల ఎన్నికల్లో ఫ్యాన్ గాలికి సైకిల్ కొట్టుకపోవాలి. నంద్యాల ఎన్నికలు నీతి, అవినీతికి, న్యాయం, అన్యాయానికి ధర్మం, అధర్మానికి మధ్య జరుగుతున్నాయి. ప్రజలు నీతి, న్యాయం, ధర్మం వైపు నిలిచి వైఎస్ఆర్‌సీపీనే గెలిపిస్తారు. గత ఎన్నికల సమయంలో ఎవరూ అడగకుండానే పాదయాత్ర పేరుతో కాపులను బీసీల్లో చేర్చుతానని చంద్రబాబు అబద్దపు హామీలు ఇచ్చి కాపుల ఓట్లు దండుకున్నారు. బలిజిలకు చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎవరికీ ఏ కష్టం వచ్చిన అందరికీ నేను అండగా ఉన్నానంటూ వైఎస్ జగన్ భరోసా కల్పిస్తున్నారు.

– జక్కంపూడి విజయలక్ష్మి, వైఎస్ఆర్‌సీపీ నాయకురాలు

వైఎస్ఆర్ హయాంలోనే కాపులకు న్యాయం:

వైఎస్ఆర్ హయాంలో కాపులకు అన్ని విధాలా మేలు జరిగింది. ఆ కుటుంబాన్ని నమ్ముకున్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు. కాపులను బీసీల్లో చేర్చుతామని చంద్రబాబు వాగ్దానం చేసి కాపునేత పవన్ కల్యాణ్ మద్దతుతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీని గాలికి వదిలేశారు. హామీని అమలు చేయాలని ముద్రగడ ఆందోళన చేస్తే అణచివేత ధోరణి వ్యవహరిస్తున్నారు.

– జక్కంపూడి రాజా, మనోహర్ నాయుడు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు


నంద్యాల నుంచే బాబు పతనం ప్రారంభం



నంద్యాల ఉప ఎన్నిక నుంచే చంద్రబాబు పతనం ప్రారంభం కావాలి. ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పుతో చంద్రబాబు గూబ పగలాలి. 1988లో వంగవీటి మోహన్ రంగ కాపు జాతిని ఒకేతాటిపైకి తెచ్చి వారి అభ్యున్నతి కోసం పాటుపడ్డారు. ప్రస్తుతం కాపులకు అండగా ఉంటానంటూ వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. మాట ఇస్తే మడమ తిప్పని నైజం ఆయనది. ఇటీవల చంద్రబాబు విజయవాడలో కాపు ఆత్మీయ సమావేశం పేరుతో నంద్యాల ప్రజలను మభ్యపెట్టి ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేశారు.

– వంగవీటి రాధాకృష్ణ , వైఎస్ఆర్‌సీపీ నేత

భవిష్యం



మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.

మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు,	రూ.50 గదులు	–ఖాళీ లేవు
రూ.100 గదులు	–ఖాళీ లేవు	రూ.500 గదులు	–ఖాళీ లేవు
సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు	వసంతోత్సవం	–ఖాళీ లేవు

కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశెనగ	రూ. 2289	రూ. 4560
పొద్దుతిరుగుడు	రూ. 2728	రూ. 2898
ఆముదం	రూ. 3861	రూ. 4076
ఉల్లి	రూ. 1110	రూ. 2370
కందులు	రూ. 3620	రూ. 3620



వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

గత 24 గంటల్లో వాతావరణం

గరిష్టం కనిష్టం

28.9°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2





ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకునేందుకు గుమికూడిన బంగారుపేట వాసులు

కన్నీటి కష్టం

– 12 రోజులుగా బంగారుపేటకు సరఫరా కాని నీరు

కల్లూరు (రూరల్): తాగునీటి కోసం నగర వాసులు అవస్థలు పడుతున్నారు. బంగారు పేటలో 12 రోజులుగా కుళాయిలకు నీళ్లు రాకపోవడంతో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. శుక్రవారం బంగారుపేటకు కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన రెండు నీటి ట్యాంకర్లు రావడంతో కాలనీవాసులు బిందెలతో నీటిని పట్టుకునేందుకు ఎగబడ్డారు. ఒకరినొకరు తోసుకున్నారు. పరిస్థితి మరింత తీవ్రం కాకముందే మునిసిపల్ అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక మహిళలు కోరుతున్నారు.

తపాలా శాఖలో ఘనంగా సద్భావన దివస్

– ప్రతిజ్ఞ చేయించిన పోస్టల్ సూపరింటెండెంట్ కె.వి.సుబ్బారావు



సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్

కర్నూలు (ఓల్డ్‌సిటీ): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే సద్భావన దివస్‌ను తపాలా శాఖ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కుల, మత, భాష, ప్రాంతీయ తత్వానికి అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తామంటూ పోస్టల్ సూపరింటెండెంట్ కె.వి.సుబ్బారావు సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ జయంతి ఆదివారం సెలవురోజున (ఈనెల 20వ తేదీన) రావడంతో రెండు రోజుల ముందుగానే సద్భావన దివస్ జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ నాగానాయక్, పోస్టల్ ఉద్యోగులు రాణి, కృష్ణవేణి, శాంతకుమారి, సాయికృష్ణ, తిప్లా నాయక్, శ్రీధర్, జగదీశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన



బెలూన్ ఎగురవేస్తున్న డీఎంహెచ్ఓ

కర్నూలు(హాస్పిటల్): మీజిల్స్, రుబెల్లా వ్యాధులు రాకుండా వేసే ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు శుక్రవారం నగరంలోని రాజవిహార్ సెంటర్‌లో బెలూన్ ఎగురవేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ వై. నరసింహులు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సున్న పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఈ మేరకు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో డెమో ఎర్రంరెడ్డి, యునిసెఫ్, డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధులు శివకిశోర్, పవన్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కె. నాగభూషణం, రీజనల్ చైర్‌పర్సన్ వెంకటరామరాజు, క్లబ్ మాజీ గవర్నర్లు ఎస్. నాగేశ్వరరావు, మాణిక్య ప్రభు, సభ్యులు సుధారాణి పాల్గొన్నారు.

రజకులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

– ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖర్



మాట్లాడుతున్న ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురుశేఖర్

కల్లూరు (రూరల్): రజకుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖర్ అన్నారు. శుక్రవారం కార్మిక, కర్షక భవన్‌లో రజకవృత్తిదారుల జిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో రజకులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని ఈ నెల 21వ తేదీ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో 600 సొసైటీలు ఉంటే 68 సొసైటీలకు మాత్రమే రుణాలు ఇచ్చారని అన్నారు. ఎన్నోసార్లు తమ సమస్యలను మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నాయకులు శ్రీను, గురుస్వామి, ఎల్లయ్య, శేషాద్రి, కురుమూర్తి, జయమ్మ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రత్యేక సెలవులు మంజూరు

కర్నూలు (రాజ్‌విహార్): సమైక్యాంధ్ర సమ్మెలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులకు ప్రత్యేక సెలవులను మంజూరు చేసినట్లు నేషనల్ మజ్దూర్ యూనియన్ రీజినల్ కార్యదర్శి మద్దిలేటి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 60రోజుల సమ్మె కాలానికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో సంస్థ ప్రత్యేక సెలువులు మంజూరు చేసిందన్నారు.

రేపు మానసిక వ్యాధులకు ఉచిత వైద్యశిబిరం

కర్నూలు(హాస్పిటల్): స్థానిక ఎన్ఆర్ పేటలోని 4వ లైన్‌లో ఉన్న సాయి వెంకటేశ క్యాన్సర్ అండ్ న్యూరోకేర్ సెంటర్‌లో ఈ నెల 20వ తేదీన మానసిక వ్యాధులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రసాద్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో మానసిక వ్యాధి నిపుణులు డాక్టర్ ఎం. జీవన వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. వ్యాధిగ్రస్తులు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకునేందుకు 97045 75527, 08518-228386 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

జనరల్ నోటీసు

ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లి.మి. **(Regd No. AMC/KRL/DCO/1)** సి.ఇ.ఓ. అయిన డి.షకీల గారి సూచన మేరకు ఈ క్రింద కనబరచిన జనరల్ నోటీస్ ఇవ్వడం జరిగినది.

08-11-2016వ తేదీన ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లి.మి., కర్నూలు వారి తరపున సి.ఇ.ఓ. అయిన డి.షకీల గారు అధ్యక్ష, ఉపఅధ్యక్ష, నిర్వహకులు ఈ క్రింద కనబరచిన షెడ్యూల్ ఆస్తి పై జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ **M/s** తిరుమల శిరిడి ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్, ఐ.టి. డిపార్టుమెంట్ పాన్ నెం. **AAAAP2958D.** హైదరాబాద్ డోర్ నెం. 18-8-220/19/13 రియాసత్‌నగర్, సైదారూర్, హైదరాబాద్ సిటి **By M.D.N.Rajaiah** తండ్రి వైకుంఠం, ప్లాట్ నెం. 74 రాజారెడ్డి నగర్, చంపాపేట్, హైదరాబాద్, తెలంగాణ స్టేట్ వారికి మరియు జి.యల్.వి. శేషయ్య యాదవ్ తండ్రి వెంకటస్వామి ఇ.నెం. 36/46-92, చిత్తారివీధి, కర్నూలు సిటి మరియు పోస్ట్, ఆధార్ నెం. 295705649152 వారికి జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ ఇవ్వడం జరిగినది. అయితే **M/s** తిరుమల శిరిడి ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ మరియు జి.యల్‌వి.శేషయ్యయాదవ్ ఆ జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ దస్తావేజును దురుద్దేశంతో వ్రాయించుకొని, జనరల్ పవర్ అప్ అటర్నీ నందు గల షరతులు నెరవేర్చనందున, సంఘమునకు నష్టము కలిగిస్తున్నందన ఈ దినమే, జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ ప్రగతి మహిళా పరస్పర సహాయక హకార పొదుపు సంఘం లి.మి. కర్నూలు సి.ఇ.ఓ.డి.షకీల గారు రద్దు చేయడం జరిగినది.

కావున ఇక నుండి ఈ క్రింద కనబరచిన ఆస్తులపై **M/s** తిరుమల శిరిడి ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు మరియు జి.యల్.వి.శేషయ్యయాదవ్‌కు ఎటువంటి హక్కులు అధికారాలు లేవు వారితో ఎటువంటి అగ్రిమెంట్ చేసుకొనివున్ననూ చట్ట ప్రకారము అది చెల్లనేరదని యావన్మంది ప్రజలకు ఈ ప్రకటన జనరల్ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూల్

1. డాక్యుమెంట్ నెం. 9774/2016. సర్వే నెం. 470/డి2, 765/3, 766/1బి డోర్ నెం. 78/3-11-ఎ-6-1, స్థల విస్తీర్ణము 1932.88 చ.గ. నిర్మాణ వైశాల్యము 11597.50 చ.అ. **ఇందులకు చెక్కుబంది :** **తూర్పు :** ఇతరుల భూమి, **పడమర :** 30 అడుగుల వెడల్పు రోడ్, **ఉత్తరము :** ప్లాట్ నెం.31 మరియు 765/3, 766/1బి మిగులు భూమి, **దక్షిణము :** నేటి దినము సంస్థకు విక్రయించి 78/3-11-ఎ-6-2 నెంబరు బిల్డింగ్ తాలుకు స్థిరాస్థి మరియు సర్వే నెం. 765/2 భూమి.

2. డాక్యుమెంట్ నెం. 9765/2016, సర్వేనెం. 470/డి2 పైకి, స్థల విస్తీర్ణము : 1022.44 చ.గ., నిర్మాణ వైశ్యాల్యము : 11930.625 చ.అ. **ఇందులకు చెక్కుబంది.** **తూర్పు :** సర్వే నెం. 765/2 భూమి, **పడమర :** ప్లాట నెం. 21, 22, 23, 24 మరియు 25, **ఉత్తరము :** మా సంఘం తాలూకు 26ఎ, 27ఎ, 28ఎ, 29ఎ నెంబర్ ప్లాట్స్, **దక్షిణం :** కొండయ్య గారి సర్వే నెం. 470ఇ1 భూమి నందలి 19 నెంబరు ప్లాట్ స్థలము

3. డాక్యుమెంట్ నెం. 9764/2016. సర్వే నెం. 470/ఇ1 పైకి, ప్లాట్ నెం. 9, స్థల విస్తీర్ణము : 261.8 చ.గ., **ఇందులకు చెక్కుబంది.** **తూర్పు :** 20 అడుగుల రోడ్డు, **పడమర :** ఇతరుల భూమి, **ఉత్తరం :** ప్లాట్ నెం.8, **దక్షిణం :** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు.


ఇట్లు వై.శ్రీనివాసులు, అడ్వకేట్, శ్రీమతి యు.వి.లక్ష్మి, గవర్నమెంట్ ప్లీడర్, కర్నూలు జిల్లా కోర్టు ఎదురుగా, కర్నూలు – 518 001.


అపు'రూపం'


తుంగభద్రనదిలో భారత దేశ చిత్రం


కర్నూలు నగరాన్ని కప్పేసిన రంగుల హరివిల్లు


త్రిశూలం మధ్యలో చంద్రుడు


రాతిలో మనిషి రూపం


పున్నమి వెలుగులో కొండారెడ్డి బురుజు


చెట్టు కొమ్మకు సౌర కాంతి


సూర్యాస్తమయం వేళ మహానంది

ఒక్క ఫొటో.. వెయ్యి పదాల భావాలు పలికిస్తుంది. చదువు రాని వారిని సైతం కదిలిస్తోంది. ఎన్నో విలువైన జ్ఞాపకాలను, రూపాలను ఎప్పటికీ మన కళ్ల ముందు ఉంచుతుంది. అంతటి ప్రాధాన్యమున్న చిత్రాలకు సజీవ రూపం కల్పించిన ఘనత ఛాయాచిత్రానిది. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 'సాక్షి' తీసిన కొన్ని చిత్రాలు మీకోసం..

– ఫొటోలు– డి.హుసేన్, వి.శ్రీనివాసులు


ఎంత కష్టం.. ఎద్దుకు బాటిల్‌తో నీళ్లు తాపుతూ..


ప్రమాదకర ప్రయాణం



విద్యారంగానికి తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం


మాట్లాడుతున్న పీడీఎస్‌యూ అధ్యక్షుడు వినోద్

కర్నూలు(ఆర్‌యూ) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని తూట్లు పొడుస్తున్నాయని పీడీఎస్‌యూ రాయలసీమ వర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు వినోద్, బీవీ రమణ విమర్శించారు. శుక్రవారం వర్సిటీ హాస్టల్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22, 23వ తేదీలలో అమలాపురంలో పీడీఎస్‌యూ రాష్ట్ర రాజకీయ, విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ కోసం నిర్వహించే ఈ శిక్షణ తరగతులకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మోహన్, రఘు, నిర్మల్, అశోక్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్‌లో 7వ స్థానం

- లక్ష్యం నిర్దేశనలో తడబాటు
- అధికంగా పిల్లల సంఖ్య నమోదు
- ఇతర జిల్లాలతో పోటీపడలేని కర్నూలు


బాలికకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం (ఫైల్)

కర్నూలు(హాస్పిటల్): మీజిల్స్, రుబెల్లా వ్యాధులు పిల్లలకు రాకుండా చేసేందుకు వేసే ఎంఆర్ వ్యాక్సినేషన్‌లో కర్నూలు జిల్లా రాష్ట్రంలో ఏడవ స్థానంలో కొనసాగుతోంది. రెండు రోజుల క్రితం జిల్లా మూడవ స్థానంలో ఉన్నా లక్ష్యం అధికంగా చూపడంతో ఇతర జిల్లాలతో కర్నూలు పోటీ పడలేకపోతోంది.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేసేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో అక్కడి మొత్తం జనాభాలో 25 శాతంగా 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలు ఉంటారని అంచనా వేసింది. ఈ మేరకు ఆయా జిల్లాల జనాభా మొత్తంలో 25 శాతంగా లెక్కించి పిల్లల సంఖ్యను తేలి్చంది. ఈ లెక్కన కర్నూలు జిల్లాలో 40లక్షల జనాభాకు గాను 25 శాతం అంటే 10 లక్షల మంది పిల్లలుండాలి. కానీ ప్రభుత్వం మాత్రం 12,27,223 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయాలని అంచనా రూపొందించింది. అయితే ఇతర జిల్లాల మొత్తం జనాభా తీసుకుంటే అక్కడి పిల్లల సంఖ్యలో తేడాలున్నాయి. ఉదాహరణకు తూర్పుగోదావరి జిల్లాలో 51లక్షల మంది జనాభా ఉంటే అందులో 25 శాతం అంటే 12.50లక్షల మంది పిల్లలు ఉండాలి. కానీ అక్కడ 12లక్షల మంది పిల్లలున్నట్లు తేల్చారు. శ్రీకాకుళం, వైఎస్‌ఆర్ కడప, చిత్తూరు, కృష్ణా జిల్లాల్లో తక్కువ లక్ష్యాలను ఇచ్చారు. దీంతో ఈ జిల్లాలు మొదటి మూడు స్థానాల్లో దూసుకుపోతున్నాయి.

అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నా...

వైద్య ఆరోగ్యశాఖలో కీలక పోస్టులన్నీ ఖాళీగా ఉన్నా ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. ఇన్‌చార్జ్ అధికారులు, ఇతర శాఖల సమన్వయంతో డీఎంహెచ్‌ఓ డాక్టర్ వై. నరసింహులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఉన్న మానవ వనరులు సరిపోకపోవడంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా కార్యక్రమం ప్రారంభమై 18 రోజులు గడుస్తున్నా ఇప్పటికి కేవలం 60 శాతం మాత్రమే లక్ష్యాన్ని పూర్తి చేయగలిగింది.

ఓడీ సౌకర్యం కల్పించాలి

కర్నూలు(అర్బన్): నంద్యాల నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఈ నెల 23వ తేదీన ఓడీ(ఆన్ డ్యూటీ) సౌకర్యం కల్పించాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే సతీష్‌కుమార్, డీ రవికుమార్ కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్. సత్యనారాయణకు వినతి పత్రం అందించారు.

అంబేడ్కర్ వర్సిటీలో డిగ్రీ ప్రవేశాలకు గడువు పెంపు

కర్నూలు(ఆర్‌యూ) : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్సిటీలో దూరవిద్య ద్వారా డిగ్రీ చేసేందుకు దరఖాస్తు గడువును ఈనెల 24 వరకు పెంచినట్లు ఆ వర్సిటీ స్టడీ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.అజంతకుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్, ఐటీఐ, పాసైనవారు డిగ్రీలో ప్రవేశానికి అర్హులన్నారు. ఆసక్తిగలవారు ఏపీ ఆన్‌లైన్‌లో అడ్మిషన్ ఫీజు చెల్లించాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో అక్టోబర్ 5వ తేదీ వరకు అడ్మిషన్ ఫీజు చెల్లించవచ్చన్నారు. అలాగే డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజును ఈనెల 24వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. వివరాలకు కర్నూలు సిల్వర్‌జూబ్లీ కళాశాలలోని అధ్యయన కేంద్రంలో లేదా www.braouonline.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని చెప్పారు.

రేపు జిల్లా సహకార కేంద్రబ్యాంకు ఆన్‌లైన్ పరీక్ష

- కర్నూలు, నంద్యాలతో సహా మరో మూడు ప్రాంతాల్లో నిర్వహణ
- కేడీసీసీబీ సీఈఓ రామాంజనేయులు వెల్లడి

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో స్టాఫ్ అసిస్టెంటు పోస్టుల భర్తీకి ఈ నెల 20 ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. 62 స్టాఫ్ అసిస్టెంటు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా 6398 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.ఆదివారం నిర్వహించే ఆన్‌లైన్ పరీక్షకు కర్నూలు, నంద్యాల, తిరుపతి, చిత్తూరు, గుంటూరుల్లో సెంటర్లు ఏర్పాటు చేశారు. కర్నూలులో 10 సెంటర్లు ఏర్పాటు చేయగా ఇక్కడ 5680 మంది పరీక్ష రాయనున్నారు. నంద్యాలలో రెండు సెంటర్లలో 410 మంది, తిరుపతి, చిత్తూరు, గుంటూరుల్లో ఏర్పాటు చేసిన సెంటర్లలో 305 మంది పరీక్ష రాస్తున్నారు. హాజరయ్యే అభ్యర్థులు రేషన్ కార్డు మినహా ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర వాటిల్లో ఏదైన ఒక ఫొటో గుర్తింపు కార్డు ఒరిజినల్‌తో పాటు జిరాక్స్ కాపీ తీసుకరావాలని జిల్లా సహకార కేంద్రబ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి రామాంజనేయులు తెలిపారు. హాల్ టికెట్‌లో అభ్యర్థుల ఫొటో ఏది ఉందో అలాంటి ఫొటో మరొకటి తీసుకురావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరన్నారు.

100 మార్కులకు జరిగే ఈ పరీక్షను రాసే అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో రెండుషిఫ్ట్‌లలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పరీక్ష సమయానికి అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు.

మంత్రి ఆదిని భర్తరఫ్ చేయాలి

- కలెక్టరేట్ ఎదుట టీఎస్‌ఎఫ్ అర్ధనగ్న ప్రదర్శన


ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

కర్నూలు(అర్బన్): దళిత, గిరిజనులను కించపరిచేలా మాట్లాడిన మంత్రి ఆది నారాయణరెడ్డిని భర్తరఫ్ చేయాలని కోరుతూ శుక్రవారం టీఎస్‌ఎఫ్ నేతలు స్థానిక కలెక్టరేట్ ఎదుట ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద అర్ధ నగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఆర్ చంద్రప్ప మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు మంత్రులు ఇటీవల దళిత, గిరిజనులను మానసిక క్షోభకు గురిచేసే విధంగా మాట్లాడుతున్నారన్నారు. మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత, గిరిజనులు ఏకమై నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీని ఓడించి బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో టీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షుడు రామరాజు, నాయకులు నిఖిల్, రాజ్‌కుమార్, పులిరాజు, రవికుమార్, సురేష్ పాల్గొన్నారు.


మృతిచెందిన అనురాధ(ఇన్‌సెట్‌లో) ఫైల్


యషిత రాయల్


డ్రైవర్ మిల్టన్


కోమాలోకి వెళ్లిన రంజిత్ (ఫైల్)

నిద్రమత్తు జీవితాలను చిదిమేసింది!

- షిరిడీయాత్రలో విషాదం
- నాందేడ్ జిల్లా నావుగామ్ వద్ద రోడ్డు ప్రమాదం
- కర్నూలుకు చెందిన ముగ్గురు మృతి

వారంతా షిరిడీసాయి యాత్రకు వెళ్లారు. స్వామి వారి దర్శనం కూడా బాగానే అయ్యింది. ఈ ఆనందంలోనే తాము వచ్చిన వాహనంలోనే తిరుగుముఖం పట్టారు. ఈక్రమంలో అందరూ నిద్రలోకి జారుకున్నారు. డ్రైవర్‌ను కూడా నిద్ర ఆవహించింది. ఆ నిద్రమత్తే వారి జీవితాలను చిదిమేసింది.

కర్నూలు :

మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా నావుగామ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నగరానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మరోవ్యక్తి కోమాలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుల కథనం మేరకు.. వెల్దుర్తికి చెందిన రమాదేవి, అనూరాధ అక్కాచెల్లెళ్లు. రమాదేవికి వెల్దురికి చెందిన భాస్కర్‌నాయుడుతో, అనురాధకు ప్యాపిలి మండలం వెంకటనాయునిపల్లె చెందిన రంజిత్‌తో వివాహమైంది. భాస్కర్‌నాయుడు వెల్దుర్తిలో ఎలక్ట్రికల్ షాప్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.


ప్రమాదానికి గురైన రంజిత్ కారు

రంజిత్ ఇంట్లో విషాదఛాయలు...

రోడ్డు ప్రమాదంలో రంజిత్ కుటుంబ సభ్యులు మృతి చెందారని తెలియడంతో అతడి బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహోద్యోగులు పెద్ద ఎత్తున విష్ణు అపార్ట్‌మెంట్‌కు తరలివచ్చారు. రంజిత్ తండ్రి రామచంద్రుడు అపార్ట్‌మెంట్‌కు చేరుకుని కన్నీరు మున్నీరయ్యారు. బంధువుల రోదనలతో అక్కడ విషాదఛాయలు అలుముకున్నాయి. రంజిత్ భార్య అనురాధ రాగమయూరిలో ఉద్యోగం చేస్తోంది. కుటుంబ సభ్యులు నాందేడ్ నుంచి మృతదేహాలను కర్నూలుకు తరలించారు.

రంజిత్ మెడికల్ రెప్‌గా పని చేస్తూ నగరంలోని బిర్లా జంక్షన్ దగ్గర ఉన్న విష్ణు అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడున్నాడు. భాస్కర్‌నాయుడు దంపతులకు ఇద్దరు కుమార్తెలుండగా పెద్ద కుమార్తె మధుమితకు ఇటీవల ఎంబీబీఎస్‌లో సీటు వచ్చింది. ఈ నేపథ్యంలో ఇరు కుటుంబాలు షిరిడీకి వెళ్లి స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం అదిలాబాద్ జిల్లా బాసరకు వెళ్తుండగా శుక్రవారం తెల్లవారుజామున నావుగామ్ దగ్గర డ్రైవర్ నిద్రమత్తులో డివైడర్‌ను గుద్దడంతో కారు బోల్తా పడింది. దీంతో అనురాధ (34), ఆమె కూతురు యషిత అలియాస్ హనీ(7), డ్రైవర్ మిల్టన్ (26) అక్కడికక్కడే మృతి చెందారు. మరో కూతురు హృషిత, కుమారుడు తన్వికి రాయల్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రంజిత్‌కు తీవ్రగాయాలు కావడంతో కోమాలోకి వెళ్లాడు. స్థానిక ఆస్పత్రిలో చికిత్స అనంతరం అతడిని హైదరాబాద్‌కు తరలించారు. నావుగామ్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. స్థానిక ఆస్పత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

రంజిత్‌ది ప్రేమ వివాహం...

రంజిత్ స్వగ్రామం ప్యాపిలి మండలం వెంకటనాయునిపల్లె. ఈయన తండ్రి రామచంద్రుడు వెల్దుర్తి మండలం రామళ్లకోటలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. వెల్దుర్తికి చెందిన అనురాధను ఎనిమిదేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకుని తండ్రికి దూరంగా కర్నూలులో ఉంటూ మెడికల్ రెప్‌గా పనిచేస్తున్నాడు.

సఖీ వన్‌స్టాప్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

కర్నూలు (టౌన్) : నగరంలోని కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సఖీ వన్‌స్టాప్ సెంటర్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.ఏ. సోమశేఖర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి రిజిస్టర్లను, ఫైళ్లను పరిశీలించారు. సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. గృహహింస, అత్యాచారాలకు గురైన మహిళలకు లీగల్ కౌన్సెలింగ్ చేసి న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. సెంటర్‌లో లీగల్ కౌన్సిలర్ జి. విజయలక్ష్మి, సోషల్ కౌన్సిలర్ నర్మద, డేటా ఆపరేటర్, ఇద్దరు హోంగార్డులు ఉంటారన్నారు. గృహహింస, అత్యాచారాలకు గురైన మహిళలు 08518–255057, ఉమెన్ హెల్ప్‌డెస్క్ 181 (విజయవాడ) ను వినియోగించుకోవచ్చని సూచించారు. న్యాయవాదులు ఆదినారాయణ రెడ్డి, పాపారావు పాల్గొన్నారు.

వచ్చే నెల 9 న ప్రజా న్యాయపీఠం

న్యాయ సేవాధికార సంస్థ (న్యూఢిల్లీ) ఉత్తర్వుల ప్రకారం వచ్చే నెల 9న జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రజా న్యాయపీఠం నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి యం. ఏ. సోమశేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. అనుపమ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రజాన్యాయపీఠం ఉంటుందని పేర్కొన్నారు. అన్ని రకాలైన సివిల్ దావాలు, రాజీకి అర్హత ఉన్న క్రిమినల్, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్, యంవీఓపీ, యన్ఐ ఆక్ట్ కేసులు రాజీ మార్గంలో పరిష్కరిస్తారని తెలిపారు.

ఆలయ ప్రవేశానికి సంప్రదాయం అడ్డు

- చిరుమాన్‌దొడ్డిలో దళితుల ఆలయ ప్రవేశం వాయిదా
- అధికారుల సమక్షంలో ఇరువర్గాల పెద్దల ఒప్పందం

ఆస్పరి : చిరుమాన్‌దొడ్డిలో దళితుల ఆలయ ప్రవేశానికి సంప్రదాయం అడ్డొచ్చింది. గ్రామంలో బాలాంజనేయ స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట సందర్భంగా దళితుల ఆలయ ప్రవేశంపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆలూరు సీఐ అబ్దుల్‌గౌస్, ఆస్పరి ఎస్ఐ వెంకటరమణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి శుక్రవారం దళితులను ఆహ్వానించారు. అయితే గ్రామ సంప్రదాయం ప్రకారం ధ్వజ స్తంభం ప్రతిష్టించిన తర్వాత 41 రోజులు వరకు పూజారి తప్ప ఎవ్వరూ ఆలయ ప్రవేశం చేయకూడదని అగ్రవర్ణాల పెద్దలు చెప్పారు. ఇందుకు దళితులు కూడా అంగీకరించడంతో ఆలయ ప్రవేశం వాయిదా పడింది.

కుదిరిన ఒప్పందం..

ఇరు వర్గాలకు చెందిన పెద్దలు సోమలింగ, రామకృష్ణ, మహనంది, శేఖర్, త్రివిక్రమ్, అంజినయ్య, నరసన్న, దస్తగిరి, రంగన్న, హనుమంతు, రామాంజిని,మల్లయ్య, సుందర్‌రాజు కలసి తాము అందరూ ఎప్పటిలాగే కలిసి మెలసి ఉంటామని, 41 రోజుల తరువాత ఆలయ ప్రవేశానికి ఎవ్వరూ అడ్డుచెప్పరని అధికారుల సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ మేరకు అధికారుల సమక్షంలో ఒకరికొక్కరు చేతులు కలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ సుశీలమ్మ, ఈఓఆర్‌డీ వీరరాజు, వీఆర్‌ఓ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.


పోలీసుల సమక్షంలో రాజీ అవుతున్న ఇరువర్గాల పెద్దలు

దళిత కాలనీని సందర్శించిన కేవీపీఎస్ నాయకులు

చిరుమాన్‌దొడ్డిలోని దళిత కాలనీని కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి, జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌బాబు, ఉపాధ్యక్షుడు మహనంది సందర్శించారు. దళితులతో సమావేశమై ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దళితులకు ఏ ఇబ్బందులు వచ్చినా రక్షణ కల్పించాలని వారు రెవెన్యూ, పోలీస్ అధికారులను కోరారు.

కర్నూలు సబ్ ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్‌కు మెమో


కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు సబ్ ట్రెజరీ కార్యాలయానికి పెన్షన్ పత్రాలు తీసుకెళ్లిన రిటైర్డ్ ఉపాధ్యాయిని పట్ల అమర్యాదగా ప్రవర్తించిన సీనియర్ అకౌంటెంట్‌కు జిల్లా ట్రెజరీ డీడీ పార్వతి వార్నింగ్ మమో ఇచ్చారు. 'అంత ఆస్తి ఏమి చేసుకుంటావు. నాకు రాసి ఇవ్వరాదూ.... సాయంత్రం ఇంటికి వస్తాను ఇంట్లో ఎవ్వరు లేకుండా చూడు అంటూ' సీనియర్ అకౌంటెంట్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదమయ్యాయి. దీనిపై సదరు మహిళాపై ఫిర్యాదు చేయడంతో డీడీ సీనియర్ అకౌంటెంట్‌కు మెమో జారీ చేశారు. ఇలాంంటి సంఘటన పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి


చిన్నారి మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు

చెర్లోపల్లె(అవుకు) : చెర్లోపల్లెలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ చిన్నారి మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు.. సాలె బ్రహ్మయ్య, లక్ష్మీ దంపతులకు గురునాగేంద్ర(4) గురువిష్ణు (2) అనే కుమారులున్నారు. రామాపురంలోని ఓ ప్రైవేటు స్కూల్ బస్సు విద్యార్థులను దింపడానికి సాయంత్రం గ్రామానికి వచ్చింది. విద్యార్థులు దిగిన తర్వాత బస్సు వెనక్కుతిప్పుతుండగా అక్కడ ఉన్న గురువిష్ణుకు బస్సుచక్రం తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ముక్కుపచ్చలారని చిన్నారి మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట్రామి రెడ్డి తెలిపారు.

రైలులో శిశువు జననం


రైలులో జన్మించిన శిశువు

తుగ్గలి : ముక్కెళ్ల గ్రామానికి చెందిన గొల్ల జయలక్ష్మి శుక్రవారం రైలులో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఆర్ఎస్ పెండేకల్ నుంచి డోన్‌కు వెళ్తుండగా లింగనేనిదొడ్డి రైల్వేస్టేషన్ సమీపంలోకి రాగానే పురిటినొప్పులు తీవ్రం కావడంతో తోటి మహిళా ప్రయాణికులు కాన్పు చేశారు. రెండో కాన్పులో ఆడ శిశువు జన్మించిందని భర్త సోమశేఖర్ తెలిపాడు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి


మృతి చెందిన బోయ శేషు

ఆర్ఎస్ రంగాపురం (బేతంచెర్ల) : ఆర్ఎస్ రంగాపురంలో ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బోయ సుబ్బరాయుడు, తిమ్మక్కల కుమారుడు బోయ శేషు(39) లారీ క్లీనర్‌గా పని చేసేవాడు. రోజూ రాత్రి ఇంటి సమీపాన ఉన్న ప్రభుత్వపాఠశాల భవనంపైకి వెళ్లి నిద్రించేవాడు. గురువారం రాత్రి కూడా యథావిధి వెళ్లాడు. శుక్రవారం తెల్లవారినా రాకపోవడంతో అనుమానం వచ్చిన తల్లి తిమ్మక్క పాఠశాలపైకి వెళ్లి చూడగా రక్తం మడుగులోడి నిర్జీవంగా పడి ఉన్నాడు. స్థానికుల సమాచారం మేరకు సీఐ కంబగిరిరాముడు, ఎస్ఐ తిరుపాలు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కర్నూలు నుంచి డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీంను రప్పించి గాలించారు. మృతుడి శరీరం పైన ఎక్కడా గాయాలు లేకున్నా ముక్కు నుంచి రక్తం రావడంతో ఎవైరానా గట్టిగా కొట్టారా లేక మద్యం మత్తులో మరణించాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా తిమ్మక్కకు ఇద్దరు కుమారులుండగా ఏడాది క్రితం కుమారుడు నరసింహుడు పిడుగుపాటుతో మృతిచెందాడు. ఉన్న ఒక్క కుమారుడు ఇలా మృతి చెందడంతో తల్లి రోదనలు మిన్నంటాయి. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య


చిన్నపుల్లయ్య

వెల్దుర్తి రూరల్: పుల్లగుమ్మిలో ఆత్మహత్యకు యత్నించిన ఓ వ్యక్తి కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామస్తుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బోయ చిన్న పుల్లయ్య(47)కు ఎకరా పొలం ఉంది. పొలంలో 12 ఏళ్ల క్రితం వేసిన మామిడిచెట్లను తొలగించి మామిడి మొక్కలను నాటాడు. అంతర పంటగా కంది వేశాడు. ఇంటి వద్ద అంగడి నిర్వహించేవాడు. కూతురు పెళ్లికి రూ.5 లక్షలు అప్పు చేశాడు. ఇటీవల బోయనపల్లె వ్యక్తి విషయంలో ఇంట్లో గొడవలు జరిగాయి. కుటుంబ కలహాలు, అప్పుల బాధతో గురువారం మధ్యాహ్నం మద్యంలో పురుగులమందు కలుపుకొని సేవించాడు. కుటుంబ సభ్యులు చిన్నపుల్లయ్యను కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్లు పురుగుల మందు తాగినట్లు గుర్తించి వైద్యమందించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం మృతిచెందాడు. మృతుడికి భార్య లక్ష్మిదేవి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ–2 నగేశ్ తెలిపారు.

కర్నూలు । శనివారం । ఆగస్టు । 19 । 2017 సాక్షి

నంద్యాల పట్టణం సాయిబాబానగర్‌లో జననేత రోడ్‌షోకు హాజరైన జనసందోహంలో ఓ భాగం, (ఇన్‌సెట్‌లో) దువా చేస్తున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



నవోదయం

వాడవాడలో ఆనందోత్సాహం..వీధివీధినా పోటెత్తిన అభిమానం.. గడపగడపలో ఆత్మీయ పరిమళం..శుక్రవారం వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన రోడ్‌షోలో వెల్లివిరిసిన 'నవో'దయం.. హారతులు ఇస్తూ మహిళలు...కరచాలనం చేస్తూ యువకులు..సెల్ఫీలు దిగుతూ చిన్నారులు.. దారి పొడువునా జన పరవళ్లు.. సాయిబాబానగర్ ఆర్చి, దేవనగర్ క్రాస్‌రోడ్, పార్కురోడ్ సెంటర్.. ప్రాంతమేదైనా ఇసుకేస్తే రాలనంత జనం. అడుగడుగునా జననేతకు ఘనస్వాగతం.. చంద్రబాబు దుర్మార్గపు పాలనను సాగనంపుదాం అంటూ ప్రతిపక్ష నేత ప్రసంగిస్తున్న సమయంలో చేతులూపుతూ ప్రజల సంఘీభావం..నంద్యాల అభివృద్ధికి పూచి నాదీ అంటూ ప్రకటించిన సమయంలో ఈలలు, కేకలతో హోరెత్తిన ఉత్సాహం. నాగులకట్ట, దేవనగర్ , నూరాని మసీదు సెంటర్‌లోనూ అదే అభిమానం. ఉప్పొంగిన జన సంద్రం. -నంద్యాల



విద్యార్థినులకు ఆశీర్వాదం..



అవ్వకు ఆత్మీయ పలకరింపు..



అన్నతో సెల్ఫీ..



మహిళలను ఆత్మీయంగా పలకరిస్తున్న వైఎస్ జగన్



దేవనగర్ సెంటర్ వద్ద జననేత రోడ్‌షోకు పోటెత్తిన జనం



చిన్నారిని లాలిస్తూ...



పార్కు రోడ్డులో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రతిపక్ష నేత



సాయిబాబానగర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న శిల్పా మోహన్ రెడ్డి



అవ్వ కష్టాలు తెలుసుకుంటూ..



చంద్రబాబు పాలనను సాగనంపుదాం అంటూ చేతులూపుతున్న ప్రజలు



ముస్లిం నేతలతో..



ఆత్మీయ స్పర్శ కోసం..




కరచాలనం కోసం ఎగబడుతున్న యువత



హారతి ఇస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు

ఎన్నికల కిక్కు!



- నంద్యాలలో పెరిగిన మద్యం విక్రయాలు
- గత ఏడాది నెలకు రూ. 10.50 కోట్ల అమ్మకాలు
- ఈ ఏడాది జూలైలో రూ. 15.93 కోట్ల మద్యం విక్రయం
- ఆగస్టులో అదనపు కోటాకు కత్తెర
- రూ. 30కోట్ల అక్రమ మద్యం దిగుమతి

నంద్యాల సాక్షి బృందం:

ఉపఎన్నిక నేపథ్యంలో నంద్యాలలో మద్యం ఏరులై పారుతోంది. మందుబాబులు రోజంతా మత్తులో జోగుతున్నారు. పట్టణంలో 15 వైన్ షాపులు, 14 బార్లు, గోస్పాడు మండలంలో మూడు వైన్ షాపులున్నాయి. గత ఏడాది జూలై నెల నుంచి ఈ ఏడాది జూన్ నెల వరకు పట్టణంలోని వైన్‌షాపులు, బార్లలో 3,15,947 మద్యం కేసులు, 1,70,759 బీరు కేసుల అమ్మకాలకు సంబంధించి రూ. 129.66 కోట్ల విక్రయాలు జరిగాయి. ఆ ఏడాదిలో సగటున నెలకు రూ. 10.11 కోట్ల అమ్మకాలు జరిపారు. ఉప ఎన్నిక నేపథ్యంలో ఈ ఏడాది జూలై నెలలోనే రూ. 15.93 కోట్ల విక్రయాలు జరగడం గమనార్హం.

పేదల కుటుంబాల్లో మద్యం చిచ్చు..

నంద్యాలలో గత నెల నుంచి ఉపఎన్నిక వాతావరణం నెలకొంది. టీడీపీ నాయకులు ఓటమి భయంతో మద్యంతో ఓటర్లను ప్రలోభపెడుతున్నారు. టీడీపీ నాయకులు ఇచ్చిన మద్యం తాగి కొందరు గొడవలకు దిగుతున్నారు. తాగిన మత్తులో ఇళ్లలోనూ భార్యాబిడ్డలతో సఖ్యతగా ఉండలేకపోతున్నారు. టీడీపీ పంపిణీ చేసే మద్యం.. పేద, సామన్య, మధ్యతరగతి కుటుంబాల్లో చిచ్చు పెడుతోంది. మద్యాన్ని అదుపు చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

రూ.30కోట్ల నకిలీ మద్యం దిగుమతి

మద్యం దుకాణాలకు కోటాను తగ్గించనున్న నేపథ్యంలో రూ. 30 కోట్ల నకిలీ మద్యం దిగుమతి అయినట్లు తెలుస్తోంది. పోలింగ్‌కు మరో నాలుగు రోజులు గడువు ఉండటంతో నంద్యాల పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నకిలీ మద్యాన్ని డంప్ చేసి పంపిణీ సిద్ధంగా ఉంచారు.

అంచనాకంటే అత్యధికం..

ఎక్సైజ్ నిబంధనల మేరకు గత ఏడాది ఆ నెలలో విక్రయించిన మద్యం కేసులపై ఈ ఏడాది ఆ నెలలో 15 శాతం అధికంగా కేసులు సరఫరా చేయాల్సి ఉంది. అయితే ఉపఎన్నిక నేపథ్యంలో ఈ నిబంధన అమలు కావడం లేదని తెలుస్తోంది. గత ఏడాది ప్రతి నెలా సగటున రూ. 10.11 కోట్ల విక్రయాలు జరిగాయి. ఈ ఏడాది జూలై నెలలో రూ. 16 కోట్లు, ఆగస్టు నెలలో ఇప్పటి వరకు 15 రోజులకే రూ. 10 కోట్ల విక్రయాలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ కోటాను తగ్గించింది. ఆగస్టు నెలలో 15 శాతం అధికంగా సరఫరా చేసేది లేదని తేల్చిచెప్పింది.

ఆగస్టు కోటా తగ్గించాలని ఆదేశాలు

ప్రతి సంవత్సరం ఆ నెలలో జరిపిన విక్రయాలకంటే 15 శాతం అదనంగా మద్యం కేసులు సరఫరా చేయాల్సి ఉంది. ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకుని గత ఏడాది ఆగస్టు నెలలో కేటాయించిన కోటా మేరకు ఇవ్వాలని, 15 శాతం అదనంగా సరఫరా చేయవద్దని ఆదేశాలు వచ్చాయి. ఆ ప్రకారమే వైన్‌షాపులు, బార్లకు మద్యం సరఫరా చేస్తాం. – జయరాం నాయుడు, ఎక్సైజ్ సీఐ, నంద్యాల

గత నాలుగు నెలల మద్యం సరఫరా వివరాలు:

నెల	మద్యం కేసులు	బీరు కేసులు	విక్రయ మొత్తం
ఏప్రిల్	29,916	17,695	రూ. 11.41కోట్లు
మే	28,819	19,975	రూ. 12.58 కోట్లు
జూన్	25,636	15,324	రూ. 11.31 కోట్లు
జూలై	32,546	17,916	రూ. 15.93 కోట్లు

- అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో న్యాయం చేస్తాం
- వైఎస్ జగన్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు
- అగ్రిగోల్డ్ బాధితుల ఆత్మీయ సమావేశంలో పార్టీ నాయకులు

అగ్రిగోల్డ్ బాధితులకు వైఎస్సార్‌సీపీ అండ

నంద్యాల సాక్షి బృందం:

అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని కడప జిల్లా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి భరోసా ఇచ్చారు. నంద్యాలలోని వైఎస్సార్ కల్యాణ మండపంలో శుక్రవారం అగ్రిగోల్డ్ బాధితుల ఆత్మీయ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌరువెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శిల్పాచక్రపాణిరెడ్డి, అనంతపురం జెడ్పీ ఫ్లోర్‌లీడర్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అగ్రిగోల్డ్ సంస్థలో 7లక్షల మంది ఏజెంట్లు, 33లక్షల మంది కస్టమర్లున్నారన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కాకుండా డైరీ, ఎరువుల ఫ్యాక్టరీ తదితర వ్యాపారాలపై దృష్టి సారించి చెక్‌బౌన్స్‌లు కావడంతో సంస్థ నష్టాల ఊబిలో కూరుకు పోయిందన్నారు. చెక్‌బౌన్స్ కేసులను ఆసరాగా తీసుకున్న సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్, మంత్రులు.. అగ్రిగోల్డ్ ఆస్తులపై కన్నేశారని ఆరోపించారు. దీంతో బాధితులు, ఏజెంట్లు బలిపశువులయ్యారన్నారు. సంస్థకు రూ. 50వేల కోట్ల ఆస్తులున్నాయని, అసలు, వడ్డీ కలిపినా అప్పులు రూ.14వేల కోట్లకు మించవన్నారు. సంస్థ భూములను ప్లాట్లుగా విభజించి విక్రయిస్తే మూడు వారాల్లోనే సమస్యకు పరిష్కారం లభించేదన్నారు. ఈనెల 3న నంద్యాల బహిరంగ సభలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో ఏజెంట్లు, డిపాజిట్‌దారుల కు బకాయిలను ప్రభుత్వమే చెల్లిస్తుందని, ఆ తర్వాతే ఆ సంస్థ ఆస్తుల వేలం ప్రక్రియ చేపడుతుందన్నారు. 2019 కురుక్షేత్ర మహాసంగ్రామానికి నాందిగా భావిస్తున్న నంద్యాల ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న రవీంద్రనాథ్‌రెడ్డి, చిత్రంలో గౌరు వెంకటరెడ్డి



సమావేశానికి హాజరైన అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లు

అభివృద్ధి పేరుతో మభ్యపెడుతున్నారు

మూడున్నరేళ్లుగా నంద్యాలను పట్టించుకోని సీఎం చంద్రబాబు ఉప ఎన్నిక నేపథ్యంలో అభివృద్ధి పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి విమర్శించారు. నంద్యాల అభివృద్ధి వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌తోనే సాధ్యమని, ఈ మేరకు ఆయన నంద్యాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దుతామని బహిరంగ సమావేశంలోనే ప్రకటించారని గుర్తు చేశారు. 120 రోజుల్లో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాల్సిన చంద్రబాబు సర్కారు.. సంస్థ ఆస్తులను కాజేసే వ్యూహం రచించిందని ఆరోపించారు.

– గౌరు

పరిష్కారానికి బదులు మోసం

– శిల్పా చక్రపాణిరెడ్డి



అగ్రిగోల్డ్‌కు విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి ప్రాంతాల్లో విలువైన ఆస్తులున్నాయని, వీటిని ప్లాట్లుగా విభజించి అమ్మితే బాధితులకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయకుండా బాధితులు, ఏజెంట్లను మోసం చేస్తోందని ఆరోపించారు. వైఎస్ జగన్ అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన నిలిచారని, వారికి న్యాయం జరిగేంత వరకు విశ్రమించబోరన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను పక్కన పెట్టుకొని ఉప ఎన్నికల ప్రచారానికి వచ్చిన బాలకృష్ణ.. సినిమా డైలాగులు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. చేతనైతే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని సవాల్ విసిరారు. 2019లో జగన్‌ను సీఎంగా చూసేందుకు ఈ ఎన్నిక నాంది కావాలని, రౌడీయిజాన్ని తరిమి కొట్టి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆల్‌ఇండియా అగ్రిగోల్డ్ కస్టమర్ ఏజెంట్ వెల్ఫేర్ అధ్యక్షుడు వంగారెడ్డి, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నాయకలు మనోహర్‌రాజ్, ఆదాంసాహెబ్, రామచంద్రగౌడ్, రాముడు, సోమన్న, ఖాదర్, శ్రీనివాసులు, రూబెన్, శ్రావణ్‌కుమార్, నారాయణ, ఆంజనేయులు, సుధాకర్, గుర్రప్ప, శివాజీరావు పాల్గొన్నారు.

తెల్లబంగారానికి 'గులాబీరంగు

పాడి-పంట

- పత్తి పైరును తినేస్తున్న గులాబీరంగు పురుగు
- వ్యవసాయశాఖలో నివారణ చర్యలు శూన్యం
- లింగాకర్షక బుట్టల కోసం ప్రతిపాదనలు పంపినా పట్టించుకోని వైనం
- గత ఏడాది మిగిలిన వాటితో పురుగు నివారణకు యత్నాలు

బీటీ పత్తికి శులభంగా వ్యాపిస్తున్న గులాబీ రంగు పురుగు..

ఖరీఫ్‌లో పత్తి సాధారణ సాగు 2,08,221 హెక్టార్లు ఉండగా ఇప్పటి వరకు 1,97,699 హెక్టార్లలో సాగైంది. 95 శాతం బీటీ పత్తి రకాలనే సాగు చేయడం విశేషం. బీటీకి గులాబీ రంగు పురుగును తట్టుకునే శక్తి లేకపోవడం వల్ల పురుగు సులభంగా వ్యాప్తి చెందుతోంది. ప్రస్తుతం పత్తి మొగ్గ, పూత దశలో ఉంది. ఈ పురుగును నివారించుకోవడానికి ఇది చక్కటి అవకాశం. పత్తిలో కాయలు ఏర్పడిన తర్వాత పురుగును అదుపు చేయడం సాధ్యమయ్యే పనికాదు. గులాబీ రంగుపురుగులు అతి సూక్ష్మంగా ఉంటాయి. పత్తి కాయలకు సూదిమొన స్థాయిలో రంధ్రం వేసి లోపలికి వెళ్లి తినేస్తాయి. ఇందువల్ల కాయలు పగలవు, పగిలినా పనికికాకుండా పోతాయి. గులాబిరంగు పురుగును ఏ విధంగా అదుపు చేసుకోవాలి అనే దానిపై వ్యవసాయ యంత్రాంగం క్షేత్ర స్థాయికిలో రైతులకు అవగాహన కల్పించేందుకు రంగం చేస్తున్నా లింగాకర్షక బుట్టలు లేకపోవడం సమస్యగా మారుతోంది. కాయలు ఏర్పడకముందే పురుగును నివారించుకునేందుకు వ్యవసాయాధికారులు సస్యరక్షణ పద్ధతులను రైతుల్లోకి తీసుకుపోయేందుకు కసరత్తు చేస్తున్నా మగ పురుగును ఆకర్షించే బుట్టలు అందుబాటులో లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. గత ఏడాది లింగాకర్షక బుట్టలను వ్యవసాయశాఖ సబ్సిడీపై పంపిణీ చేసింది. అప్పట్లో పురుగు తీవ్రత అంతగా లేదు. ఈ సారి వర్షాభావ పరిస్థితులు నెలకొనడం పురుగు ప్రబలడానికి కారణమవుతోంది. జిల్లాకు లింగాకర్షక బుట్టలు ఎన్ని అవసరం అనే దానిపై అన్ని మండలాల వ్యవసాయాధికారుల నుంచి వివరాలు తీసుకొని వ్యవసాయశాఖకు పంపినా ఇంతవరకు అతీగతీ లేదు.

రైతులను చైతన్యం చేసే దిశగా చర్యలు..

గులాబీరంగు పురుగు నివారణలో రైతులను చైతన్యం చేసే దిశగా జిల్లా వ్యవసాయశాఖ చర్యలు చేపట్టింది. పత్తి సాగు చేసిన ప్రతి రైతును కలిసి ఏ విధంగా నివారించుకోవాలనే దానిని వివరించడానికి ప్రత్యేక క్యాంపైన్‌లు నిర్వహించనున్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకు 60వేల కరపత్రాలు, 20వేల వాల్‌పోస్టర్లు సిద్ధం చేశారు. గత ఏడాది మిగిలిపోయిన లింగార్షక బుట్టలను అప్పటి ధరల ప్రకారమే పంపిణీ చేయనున్నారు. లింగాకర్షక బుట్ట పూర్తి ధర రూ.33.90 ఉండగా ఇందులో 90శాతం సబ్సిడీ ఉంటుంది. ఏర ధర రూ.10.70 ఉండగా 90 శాతం సబ్సిడీ ఉంటుంది. ఎకరాకు 4 బుట్టలు అవసరం. ఒక్కో బుట్టకు 4 ఏరలు కావాలి. ఇవి 90 రోజుల పాటు పని చేస్తాయి. లింగాకర్షక బుట్టల అవసరం ఎంతో ఉన్నా సరఫరా చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పురుగు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే లింగాకర్షక బుట్టలను సరఫరా చేయాల్సిన అవసరం ఉంది.

పత్తిలో గులాబీరంగు పురుగు బెడద రోజురోజుకు తీవ్రమవుతోంది. పత్తికి అత్యంత ప్రమాదకారి అయిన గులాబీరంగు పురుగు నివారణలో లింగాకర్షక బుట్టల అవసరం ఎంతో ఉంది. సామూహికంగా పత్తి సాగు చేసిన రైతులు పొలంలో లింగాకర్షక బుట్టలు అమర్చి మగపురుగులను ఆకర్షించడం ద్వారా పురుగు ఉనికిని గుర్తించడమేగాక ఉధృతిని తగ్గించుకునే అవకాశం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే లింగాకర్షక బుట్టల కొరత తీవ్రమైంది. పత్తిని గులాబీరంగు పురుగు తినేస్తున్నా వ్యవసాయశాఖ పట్టనట్లు వ్యవహరిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

-కర్నూలు(అగ్రికల్చర్)

గత ఏడాది మిగిలిన బుట్టలకు మోక్షం..

గత ఏడాది గులాబీరంగు పురుగు తీవ్రత అంతగా లేకపోవడం వల్ల ఈ బుట్టలు మిగిలిపోయాయి. ఎమ్మిగనూరు పామ్‌లో 55వేల బుట్టలు ఉండగా పురుగు తీవ్రం అయిన నేపథ్యంలో హడావుడిగా తెప్పించి కర్నూలు సబ్ డివిజన్‌కు 10వేలు, ఆదోని సబ్ డివిజన్‌కు 15750, ఓర్వకల్ మండలానికి 2500 ప్రకారం సరఫరా చేశారు. మిగిలిన వాటిని ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌కు వినియోగిస్తున్నారు. ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాల్సింది. వీటిల్లో మూడు రోజుల పాటు వరుసగా 10 రెక్కల పురుగులు పడితే పురుగు తీవ్రత ప్రమాద దశలో ఉన్నట్లు. వెంటనే సస్య రక్షణ పద్ధతు పాటించాల్సి ఉంది. రైతులందరు సామూహికంగా ఈ చర్యలు చేపడితే ఫలితం వచ్చే అవకాశం ఉంది. అయితే తగినన్ని లింగాకర్షక బుట్టలు లేకపోవడం వల్ల నివారణ ప్రశ్నార్థకమవుతోంది. కాయలు ఏర్పడే లోగా పురుగును అదుపు చేసుకుంటేనే ఉపయోగం. తర్వాత పురుగు కాయలోకి దూరిపోవడం వల్ల మందులు వాడినప్పటికీ ఫలితం ఉండదు.

సెప్టెంబర్ 1 నుంచి ఆన్‌లైన్ ద్వారా ఎరువుల పంపిణీ

- జేడీఏ ఉమామహేశ్వరమ్మ



మాట్లాడుతున్న జేడీఏ

కర్నూలు(అగ్రికల్చర్): వచ్చే నెల 1నుంచి 100శాతం రసాయన ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా చేపట్టాలని, మాన్యువల్‌గా పంపిణీ చేస్తే చర్యలు తప్పవని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డ్వామా సమావేశ మందిరంలో ఎరువుల హోల్‌సేల్ డీలర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో జేడీఏ మాట్లాడుతూ జిల్లాకు ఇప్పటి వరకు 688 ఈ-పాస్ మిషన్‌లు వచ్చాయని, 624 మిషన్‌లను రీటైల్ డీలర్లకు పంపిణీ చేశామని, 274 మంది ఈ-పాస్ మిషన్‌ల ద్వారా ఎరువులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. మిషన్‌లలో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకే మరోసారి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆన్‌లైన్‌లో పంపిణీ జరిగిన ఎరువులకే కేంద్రం సబ్సిడీ ఇస్తుందన్నారు. సమావేశంలో మాస్టర్ ట్రైనర్లు రాజేష్, మాలకొండారెడ్డి, శివ, డీడీఏ పీపీ మల్లికార్జునరావు, అగ్రానమీ ఏడీ ఉమామహేశ్వరరెడ్డి, సాంకేతిక వ్యవసాయాధికారి వేదమణి పాల్గొన్నారు.

ఉత్పాదకతను మరింత పెంచుదాం

ఇక్రిశాట్ సహకారంతో వ్యవసాయ ఉత్పాదకతను మరింత పెంచేందుకు రైతులను ప్రోత్సహించాలని జేడీఏ ఉమామహేశ్వరమ్మ సూచించారు. రైతు కోసం కార్యక్రమం కింద పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న దేవనకొండ, బనగానపల్లి మండలాల వ్యవసాయాధికారులు, ఏడీఏలు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో తన చాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో జేడీఏ మాట్లాడారు. ఉత్పాదకత పెంచడానికి పాటించాల్సిన మెలకవలను రైతులకు వివరించాలని స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులను అదేశించారు. ఇక్రిశాట్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ ప్రభాకర్ పాఠక్ మాట్లాడుతూ రైతులు ఉత్పత్తి చేసిన వాటిని సర్టిఫై చేసి సీడ్ బ్యాంకు ద్వారా రైతులకు పంపిణీ చేస్తామన్నారు. వేరుశనగ, కొర్ర, కంది, సజ్జ, శనగ విత్తనాల్లో అభివృద్ధి చేసిన రకాలనే రైతులకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. సమావేశంలో ఇక్రిశాట్ శాస్త్రవేత్త ఆదినారాయణ, పత్తికొండ ఏడీఏ నారాయణనాయక్, బనగానపల్లి, దేవనకొండ వ్యవసాయాధికారులు విజయకుమార్, అల్తాఫ్, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు మోహన్‌రాజు, మోహన్ పాల్గొన్నారు.

సీఎం సొంతూళ్లోనే దళితులపై వివక్ష



మాట్లాడుతున్న కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి

ఆదోని అగ్రికల్చర్: ముఖ్యమంత్రి చంద్రబాబు సొంతూరైన నారావారి పల్లెలోనే దళితులు అరుగుపై కూర్చోరాదని ఆంక్షలు ఉన్నాయని, ఇల్లు చక్కబెట్టుకోలేని ముఖ్యమంత్రి రాష్ట్రంలో కుల వివక్షతను ఎలా రూపుమాపుతారని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందబాబు ప్రశ్నించారు. ఆస్పరి మండలం చిరుమాన్‌దొడ్డిలో వివక్షతకు గురైన దళితులను పరామర్శించారు. అనంతరం ఆదోనిలో భీమాస్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆస్పరి మండలం చిరుమాన్‌దొడ్డిలో ఈనెల 12న దళితులను ఆలయంలోకి రాకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. గ్రామంలో దళితులకు క్షవరం చేయడం లేదని, వారి పెళ్లిళ్ల ఊరేగింపులు గ్రామ వీధుల్లోకి రాకుండా ఆంక్షలు ఉన్నాయన్నారు. సీఎం చంద్రబాబు పరిపాలనలో దళితులు దాడులకు, వివక్షతకు గురవుతూనే ఉన్నారన్నారు. సంఘటన జరిగిన రోజు ఎస్సీ, ఎస్టీ కమిషనర్ చైర్మన్ కారెం శివాజీ, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్క ఆనందరావు జిల్లాలోనే ఉన్నా సంఘటన పట్ల ఆరా తీసిన దాఖలాలు లేవన్నారు. వీరు దళిత ద్రోహులుగా మిగిలి రాజకీయ నాయకుల చేతుల్లో పావులుగా మారారని ఆరోపించారు. మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులను కించపరిచే విధంగా మాట్లాడడం బట్టి చూస్తే దళితుల పట్ల ఏ మేరకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు. ఆర్డీఓ, డీఎస్పీలు గ్రామాల్లో పర్యటించి కుల వివక్షతను రూపు మాపే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో డివిజన్ ఉపాధ్యక్షుడు గోపాల్, ఆస్పరి మహానంది పాల్గొన్నారు.

20 న రాజీవ్‌గాంధీ జయంతి

కర్నూలు (ఓల్డ్‌సిటీ): ఈ నెల 20 న డీసీసీ ఆధ్వర్యంలో స్థానిక కళావెంకట్రావ్ భవనం, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించనున్నట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి కె.పెద్దారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు పి.లక్ష్మిరెడ్డి అధ్యక్షతన ఉదయం 10.00 గంటలకు పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తామన్నారు. అనంతరం కార్యకర్తల సమావేశం ఉంటుందన్నారు. కార్యక్రమానికి పార్టీ జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, వివిధ విభాగాలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

పోస్టాఫీసుల్లో స్తంభించిన లావాదేవీలు

- మూడో రోజు కొనసాగిన నిరసన



మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న జీడీఎస్‌లు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): సమాన పనికి సమాన వేతనం పొందలేక ఏళ్ల తరబడి వెట్టికి గురవుతున్నామంటూ గ్రామీణ తపాలా ఉద్యోగులు (జీడీఎస్‌లు) ఆందోళన వ్యక్తం చేశారు. పర్మినెంట్ చేయాలనే డిమాండ్‌తో స్థానిక హెడ్ పోస్టాఫీసు ఆవరణలో బుధవారం నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు. మూడో రోజైన శుక్రవారం వినూత్న రీతిలో పోస్టాఫీసు ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఎమ్మిగనూరు ప్రాంత ఉద్యోగులు నాగరాజు, వెంకట్రామిరెడ్డి, శ్యామ్ తదితర నాయకుల నేతృత్వంలో ర్యాలీ నిర్వహించారు. ఆదోని హెచ్‌ఓతో పాటు పత్తికొండ, నందికొట్కూరు, ఆత్మకూరు, బేతంచెర్ల వంటి ఎస్‌ఓల్లో ఆ సమీప ప్రాంతాల ఉద్యోగులు నిరసనలు వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల మూడు నాలుగు గంటల సేపు కార్యాలయాలు బంద్ మూతబడటంతో తపాలా లావాదేవీలు స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా ఏఐజీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి వి.లక్ష్మీకాంత్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 90 శాతం సమ్మె విజయవంతమైందన్నారు. ఢిల్లీలో ప్రధాన కార్యదర్శి మహదేవయ్య సామాజిక న్యాయ శాఖ మంత్రిని కలిశారని, సమస్యను పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌పీఈ పీ3 కార్యదర్శి వై.శ్రీనివాసరెడ్డి, పోస్టుమెన్ యూనియన్ కార్యదర్శి ఈశ్వరయ్య, రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యదర్శి బ్రహ్మయ్య పాల్గొని సంఘీభావం తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DISTANCE EDUCATION

■ AP Open / NIOS ద్వారా ఒకే సంవత్సరంలో 10th / Inter All Groups Pass గ్యారెంటీ. One Sitting Degree, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, B.Tech. శ్రీ సాయి అకాడమి. Cell: 99850 44790, 84999 43847. [L-598207]

■ Open 10th, ఒకే సం॥లోనే ఇంటర్, ఎలాంటి విద్యార్హత లేకున్నా Open Degree/ PG సంప్రః 90100 16464, 73969 01351 [L-393]

ఇంటర్ పాస్/ ఫెయిలైనా డిగ్రీ

■ నాగార్జున, గీతం, రాయలసీమ యూనివర్శిటీల దూర విద్య ద్వారా B.Sc, B.A (All), B.Com, CA, BBM, BCA, B.Com-Gen రెగ్యులర్ & డిస్టెన్స్. హాస్టల్ కలదు. శ్రీ విజయదుర్గ డిగ్రీ కళాశాల, కర్నూలు. 93937 28410. [L-598211]

COMPUTERS



EXCELLENT COACHING

■ B.Tech/Degree / Diploma / Inter వారికి Supply & Regulars కి; ECET - Long Term కి Coaching ఇవ్వబడును. Pass Guarantee, Krishna Nagar, KNL - 94905 42826. [L-598085]

Real Estate

■ కర్నూలుకు అతి సమీపంలో ఓపన్ ప్లాట్లు వాయిదాల పద్ధతిలో కలవు. గుత్తి పెట్రోల్ బంక్ నుండి 3.కి.మీల దూరంలో గేటెడ్ కమ్యూనిటీ హౌసెస్ కలవు. (33x40) బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర: క్రిష్ణమూర్తి – 95330 49765. [L-598221]

■ కోడుమూరు – గార్గేయపురం రోడ్‌ల లో తక్కువ ధరకే అప్రూవల్ కలిగిన ఓపన్ ప్లాట్లు & ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. సంప్రః 93938 51299 [L-598222]

FLAT FOR SALE

■ Kurnool Near Nandyal Checkpost 3 BHK deluxe Flats with wood work & Car parking with All Aminities. Total 2nd Floor 6th block. Opp. Good Shephered School. MS9 Sravani Heights. 99892 42603, 97013 34428 [L-598223]

■ కర్నూలు నుండి నందికొట్కురు రోడ్‌లో సనత్‌నగర్‌లో అంజనాద్రి టవర్స్ రెసిడెన్సీలో ఫ్లాట్ నెం:201 2nd ఫ్లోర్ 2BHK కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సంప్ర:9573377034, 9849981426 [C-617218]

SHOP FOR SALE

■ కర్నూలు అలంకార్ ప్లాజా, పార్క్ రోడ్ నందు తూర్పు ఫేసు 3వ ఫ్లోర్‌లో ఆఫీసులకు అనుకూలమైన షాపులు నెం. 10, 11 & 12 (1008 sft) అమ్మకానికి కలవు. సంప్రః 94419 02567 [L-598061]

TO-LET

■ కర్నూలు – అశోక్‌నగర్, శ్రీకృష్ణ కాలనీలో పార్కు ప్రక్కన గల 2BHK కారు పార్కింగ్, అన్ని వసతులు గల ఇల్లు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. 93940 88001 [L-598219]

■ కర్నూలు బాలాజీనగర్ ఆర్చ్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ 1200 sft & 1st ఫ్లోర్ 2200 sft గల బిల్డింగ్ బ్యాంకు, ఆఫీసులకు / కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. సంప్రః 86867 77686 [L-598059]

Services

■ అనంతపూర్, కడప, కర్నూల్ జిల్లాలో ఉన్న LIC మైక్రోఇన్సూరెన్స్‌లో, ఏజెంట్స్ & సబ్ ఏజెంట్స్‌గా మోసపోయిన ప్రజలు అందరూ... ప్లీజ్ కాంటాక్ట్ ✆ 9949008425, 9848510647. K.P. రంగారావు [O-595266]

BUSINESS SERVICES



GOLD FINANCE

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : సెల్: 8790783258. [A-8468]

BUSINESS OFFER

■ Wonderful Business Oppertunity waiting for you simple work good income daily earn 1500 part/ full time students MBA and unemployed. Cell : 91218 27604 [L-598216]

■ చాక్‌పీస్‌లు తయారుచేయు పరిశ్రమ నెలకొల్పడం ద్వారా నెలకు అధిక ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. అచ్చులు, ముడిసరుకులు మా వద్ద లభించును. ✆ 7799224518, 9071507522. [B-884226]

SEPTIC TANK



■ సెప్టిక్‌ట్యాంక్ నిండినదా! కేవలం 10 ని॥లలో హై పవర్ మిషన్‌తో క్లీన్ చేయబడును. శ్రీసాయి సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్, బంగారు పేట, కర్నూలు. 94405 88660, 98492 29717. [L-598220]

Wanted

■ డోన్ KVS హాస్పిటల్ నందు పని చేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ – 2, ANM / GNM Sisters - 3 కావలెను. డాక్టర్ సెల్: 95331 19937, 99663 76749. [L-598224]

■ కొత్తగా ప్రారంభించిన మా సంస్థ నందు 26 సం॥ లోపు యువతీ/ యువకులు 21 మంది కావలెను. అర్హత: 7–ఇంటర్ (P/F) జీతం : 5000+3000+ప్రమోషన్‌లో 12500/-. ఫ్రీరూం. నో ఫీజు. 99633 28757, కర్నూలు [L-598218]

■ ప్రముఖ ఇంటీరియర్ షాప్ నందు మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వయస్సు: 25–35, అర్హత: డిగ్రీ/ MBA, ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. కర్నూలు – 94416 56168. [L-598073]

■ K.G.R డెవలపర్స్‌లో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 10,000/– నుండి 15,000/– లు మరియు ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 93918 50683, క్రొత్త బస్టాండ్ దగ్గర, కర్నూలు. [L-197]

■ SSC / INTER / Degree (P/F) అయి ఖాళీగా ఉన్న 39 మంది స్త్రీ/పు లు మా కంపెనీలో జాబ్ చేయుటకు కావలెను. జీ: 10 వేలు + DA 4200 + బోనస్ + ఫ్రీ రూం, శ్రీనివాస టాకీస్ ఎదురుగా, కల్లూరు రోడ్, కర్నూలు – 95502 50229. [L-598092]

■ కర్నూలు జిల్లాకు నంద్యాల, ఎర్రగుంట్ల, నెల్లూరు, నాయుడుపేట, రేణుగుంట సమీపంలో గల ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. అర్హత: 10th, Age: 20–45, 8 గం॥లు డ్యూటీ, జీతం: 8–10 వేలు, రూం + భోజనం ఫ్రీ. సెల్: 97050 94215. [L-598078]

■ GST సువిధ కేంద్రాలు భారత ప్రభుత్వంచే నిర్వహించబడుచున్న GST సువిధ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు బిజినెస్ ప్రొవైడర్లు కావలెను. ఆడిటర్లకు, ఇంటర్నెట్ సెంటర్లకు సువర్ణ అవకాశం. సంప్రః 96662 91198, 96662 91168 [L-598163]

■ హైదరాబాద్ సమీపంలో గల కంపెనీలో మరియు ఫ్యాక్టరీలో వర్క్ చయేయుటకు హెల్పర్స్, ప్యాకర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (చదువు, అనుభవం అవసరం లేదు), రూం + భోజనం ఫ్రీ, జీతం: 10–12 వేలు. సెల్: 97039 28465. [L-598096]

■ SSN డిఫెన్స్ అకాడమి & SSN ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ వర్క్ చేయుటకు MBA / B.Tech M/F కావలెను. కర్నూల్ లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 70361 51185, 99515 88535 [O-595438]

■ Hyd 5 స్టార్ హోటల్‌లో హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను.జీతం:6–12వేలు.A:18-25, రూం+మీల్స్, బస్‌పాస్ ఫ్రీ సంప్ర: 6–1–585/B/1/12, మారుతీనగర్,ఖైరతాబాద్–Hyd.9581678034, 8639879970. [H-693818]

■ Hyd 5స్టార్ హోటల్స్‌లో 20మంది క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీ: 10వేలు, రూం+మీల్స్ బస్‌పాస్ ఫ్రీ.Age:18-25,సంప్ర:6-279, సాయి క్రిష్ణ గ్రూప్. J.Hills, Hyd. 7780115222. [H-595546]

■ డైరెక్ట్ కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ స్టాఫ్స్ కావలెను. Qly: Any Degree H.No. 5-70-1, నెరెడ్‌మెట్, Hyd. దుర్గాగుడి దగ్గర సంప్ర: 8897252883, 7674825857. [H-693711]

■ Hydలో 5స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీతం:6K-12K, రూం+ఫుడ్, ఫ్రీ, డైరెక్ట్ జాబ్, No ఫీజు. సంప్ర: H.No. 6-3-1247/209, ఖైరతాబాద్,Hyd. 9440692673 [H-693832]

■ నెల్లూరు జిల్లా మీనాక్షి పవర్‌ప్లాంట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, SOలు కావలెను. 8 గం॥, మంచి జీతం + ఉచిత రూమ్స్ కలవు. 94926 34281. [N-847540]

■ JP Group Required Marketing Executive for Kurnool Branch for Automobile Spare Parts of Bajaj & TVS Hard working Candidates, Fluent in Telugu, English and Hindi Candidates with Experience will be given Preference K.Kishore. 8099856598. [HA-1643]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పెయిడ్ న్యూస్‌పై మరింత నిఘా

– ఎంసీఎంసీ సభ్యులకు కలెక్టర్ ఆదేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(అగ్రికల్చర్): పత్రికల్లో ప్రచురితమయ్యే చెల్లింపు(పెయిడ్) వార్తలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ..ఎంసీఎంసీ సభ్యులను ఆదేశించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందస్తు అనుమతి లేకుండా కరపత్రాలు ముద్రించి పంపిణీ చేసిన అభ్యర్థులకు ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా నోటీసులు జారీ చేయాలన్నారు. శాటిలైట్ చానల్స్, స్థానిక కేబుల్ టీవీలో ప్రసారమయ్యే కథనాలు, స్క్రోలింగ్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ.. బరిలో ఉన్నవారికి సంబంధించిన ప్రకటనలు, ఇతర ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన వ్యయాలను అభ్యర్థుల పేరుతో ఖర్చు రాస్తామని వివరించారు. సమావేశంలో జేసీ–2 రామస్వామి, డీఆర్‌ఓ గంగాధర్‌గౌడు, కేంద్ర ప్రభుత్వ ప్రచార అధికారి శివహరినాయక్, పమాచారశాఖ డీఈఈ బాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

23న వేతనంతో కూడిన సెలవు

– ఉప ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఉత్తర్వులు జారీ

కర్నూలు(అగ్రికల్చర్): ఈ నెల 23న ఉప ఎన్నికల పోలింగ్ ఉన్నందునా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రయివేటు సంస్థల ఉద్యోగులందరికీ సెలవు ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ శుక్రవారం జీఓ ఆర్‌టీ నెంబరు 1820 జారీ చేశారు.

ఓట్ల తొలగింపుపై జనాగ్రహం



విషయంపై సుదర్శనశర్మకు వివరిస్తున్న ఓటర్లు

నంద్యాల అర్బన్: నంద్యాల పట్టణంలోని 4వ వార్డు మేడంవారి వీధిలో వైశ్య వర్గానికి చెందిన కొందరి ఓట్లను తొలగించడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం వార్డుకు చెందిన కె.రత్నమ్మ, అపర్ణ, నవీన్‌కుమార్, నాగరాజులతో కలిసి సుమారు కొందరు మహిళలు వార్డు పర్యటనకు వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆల్ ఇండియా బ్రాహ్మణ సంఘం కో చైర్మన్ యమ్మనూరు సుదర్శనశర్మకు సమస్యను వివరించారు. వైశ్యులు వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఓటు వేస్తారన్న ఉద్దేశంతోనే పథకం ప్రకారం అధికార పార్టీ సుమారు 700ఓట్లు తొలగించిందన్నారు. విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని సుదర్శనశర్మ చెప్పారు. అధికారులపై ఒత్తిడి పెంచి తిరిగి నమోదయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

సీఎం హామీ ఇవ్వకపోతే టీడీపీని ఓడిస్తాం

– కేశవరెడ్డి బాధితుల సంఘం



సమావేశంలో మాట్లాడుతున్న బాధితులు

నంద్యాల: కేశవరెడ్డి విద్యా సంస్థల నిర్వాహకుడు కేశవరెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసి తీసుకున్న రూ.280 కోట్లను చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇవ్వకపోతే ఉప ఎన్నికలో టీడీపీని ఓడిస్తామని కేశవరెడ్డి బాధితులు స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని భగత్‌సింగ్ గ్రంథాలయంలో కేశవరెడ్డి బాధితుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కేశవరెడ్డి పాఠశాలలో పిల్లలను చదివించకునేందుకు 10,799 మంది దాదాపు రూ.280 కోట్లు డిపాజిట్ చేశారన్నారు. ఈ డబ్బు తీసుకుని కేశవరెడ్డి మోసం చేశాడన్నారు. దీనికంతటికి కారణం కేశవరెడ్డి వియ్యంకుడు, మంత్రి ఆదినారయణరెడ్డే కారణమన్నారు. ఉప ఎన్నికల పర్యటనలో భాగంగా నంద్యాలకు వస్తున్న సీఎంను కలుస్తామన్నారు. సమావేశంలో ప్రసాద్, చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అల్లాబకాష్, రఘుబాబు, హేమసుందరి, లక్ష్మీనాయక్, సుబ్బారెడ్డి, రవికుమార్, శ్రీనివాసరెడ్డి, రమేష్‌తో పాటు మరో 50 మంది పాల్గొన్నారు.

అంతన్నారు..ఇంతన్నారు





రవి థియేటర్ ఎదురుగా వాహనాలకు అడ్డంగా రహదారిపై పడుకున్న పశువులు, వినాయక్ ఘాట్ వద్ద గాడిద



కృష్ణానగర్‌లో జనావాసాల మధ్య పందుల సంచారం

- నగరంలో స్వైర విహారం చేస్తున్న పందులు
- ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్న పశువులు
- నియంత్రణ చర్యలు తీసుకోవడంలో విఫలమైన కమిషనర్
- కనిపించని బ్లూ క్రాస్ సేవలు
- ప్రజలకు తప్పని తిప్పలు

కర్నూలు (టౌన్):

'మూడు రోజులు గడువు ఇస్తున్నాం..నగరంలో జనావాసాల మధ్య పందులు కనిపించకూడదు. ఒకవేళ కనిపిస్తే కాల్చివేస్తాం. జీవాలు (ఆవులు, గాడిదలు) రోడ్డుపై తిరగకూడదు. తిరిగితే సంబంధిత యజమానులకు రూ.2 వేల జరిమాన విధిస్తాం' అని నగరపాలక కమిషనర్ డాక్టర్ సి.బి. హరినాథ్‌రెడ్డి ఈనెల 9వ తేదీన ప్రకటించారు. ఆయన చెప్పి నేటికి పదిరోజులవున్నా తీసుకున్న చర్యలు శూన్యం. ఎప్పటిలాగే పందులు ఇళ్ల మధ్య తిరుగుతున్నాయి ..పశువులు రోడ్లపై సంచరిస్తున్నాయి. ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు.

కుక్కలు, పందులు, గాడిదలు, గోవులను నియంత్రించేందుకు బ్లూక్రాస్ అనే సంస్థకు కర్నూలు నగరపాలక సంస్థ అధికారులు కాంట్రాక్టు అప్పగించారు. వీరు కుక్కలకు సంతాన నిరోధక అపరేషన్లు చేయడమే కాకుండా... పందులు, గాడిదలు, గోవులను ఊరికి దూరంగా తరలిస్తారు. లేకుంటే జరిమానాలు విధిస్తారు. అయితే ఈనెల 1 వ తేదీ నుంచి ఈ సంస్థ రంగంలోకి దిగినా... ఎక్కడి గాడిదలు, గోవులు, పందులు అక్కడే అన్న చందంగా కనిపిస్తున్నాయి. స్థానిక రవి థియేటర్, వినాయక్ ఘాట్ ప్రాంతాల్లో ప్రధాన రహదారిపై గోవులు అడ్డంగా తిరుగుతున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక పందులు స్వైరవిహారం గురించి చెప్పనక్కరలేదు. క్రిష్ణానగర్, న్యూ క్రిష్ణానగర్, ఆదిత్యనగర్‌లలో అవి ఏకంగా ఇళ్లలోకి వస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. పదిరోజుల క్రితం హడావుడి చేసిన నగరపాలక సంస్థ అధికారులు, బ్లూక్రాస్ సంస్థ సభ్యులు ఎక్కడున్నారని నగరప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఆర్‌యూలో తాగునీటి సమస్య పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న విద్యార్థులు

కర్నూలు(ఆర్‌యూ): రాయలసీమ యూనివర్సిటీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కార్యాలయం ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.మహేంద్ర, వీరేష్ మాట్లాడారు.

నిర్మల్‌నగర్ పార్కులో జంగిల్ క్లీనింగ్

- మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో పనులు ప్రారంభం

కల్లూరు (రూరల్): కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ సి.బి. హరినాథరెడ్డి ఆదేశాల మేరకు నిర్మల్‌నగర్ పార్కులో జంగిల్ క్లీనింగ్ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. గురువారం ఎస్‌బీఐ నిర్మల్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే. ఇందుకు వెంటనే స్పందించిన కమిషనర్ మున్సిపల్ పార్కు స్థలం అన్యాక్రాంతం కాకుండా చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టేందుకు చర్యకలు చేపట్టారు.

చౌడేశ్వరి దేవికి తామర పుష్పాలతో అలంకరణ

కర్నూలు(న్యూసిటీ): సప్తగిరి నగర్‌లోని మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయంలో చౌడేశ్వరి దేవికి మూడు వేల తామర పుష్పాలతో అలంకరణ చేశారు. శ్రావణ మాసం బహుళ ఏకాదశి చివరి శుక్రవారాన్ని పుర స్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భరతమాత మాతృ మండలి అధ్యక్షురాలు పి.పద్మావతమ్మ, సభ్యులు సౌభాగ్యమ్మ, జయలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అభయాంజనేయస్వామి ధ్వజ శిఖర ప్రతిష్ట

కర్నూలు(న్యూసిటీ): జిల్లా పరిషత్‌లోని అభయాంజనేయస్వామి ధ్వజ శిఖర ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామికి పంచామృతాభిషేకం చేసి పట్టువస్త్రాలతో అలంకరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ బి.ఆర్. ఈశ్వర్, రిటైర్డ్ అకౌంట్స్ ఆఫీసర్ సిద్దేశ్వర్, ఆత్మకూర్ జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తాచాటాలి



ఫుట్‌బాల్ జట్టు క్రీడాకారులతో టీజీ

కర్నూలు (టౌన్): రాష్ట్ర స్థాయి బాలుర అండర్–14 ఫుట్‌బాల్ పోటీల్లో సత్తాచాటి చాంపియన్స్‌గా తిరిగిరావాలని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టీజీ నివాసంలో ఫుట్‌బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఫుట్‌బాల్ క్రీడకు ఆదరణ పెరుగుతుందన్నారు. జిల్లా ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి యం. విజయకుమార్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 23 వ తేదీ వరకు అనంతపురంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ జరుగుతుందని తెలిపారు. పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును ఆయన ప్రకటించారు. బాలుర జట్టులో వంశీరాజు, భీమేష్ (గుడికల్) కిరణ్, మహేష్ (లక్ష్మీపురం) మస్తాన్ వలి, జశ్వంత్, నాగేంద్ర, హర్షిత్‌గౌడ్, ఉదయ్, చిరుకుమార్, క్రాంతి అభినయ్, రఫీక్, వెంకటేష్ (కర్నూలు) పాల్ (ఆదోని) కోచ్‌లుగా నారాయణ, మేనేజర్‌గా మహబూబ్‌బాషా ఎంపికయినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు, ఫుట్‌బాల్ సంఘం ప్రతినిధులు రామాంజనేయులు, సురేంద్ర పాల్గొన్నారు.

జి.పుల్లయ్య కాలేజీలో వర్క్‌షాపు



అధ్యాపకుడిని సన్మానిస్తున్న పుల్లయ్య కాలేజీ సిబ్బంది

కర్నూలు సిటీ: నగర శివారులోని జి.పుల్లయ్య ఇంజినీరింగ్ కాలేజీలో ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో ఆర్డినో కమ్యూనికేన్స్–అప్లికేషన్ యూజింగ్ మ్యాట్‌ల్యాబ్ అనే అంశంపై శుక్రవారం వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపుకు రిసోర్స్ పర్సన్‌గా అధ్యాపకుడు ప్రతాప్‌రాజమూల వ్యవహరించగా కాలేజీ ప్రిన్సిపాల్ డా.సి శ్రీనివాసరావు, డీన్ డా.ఎస్ ప్రేమ్‌కుమార్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి డా.ఎం రాంప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎల్‌ఎల్‌ఆర్ మేళాను పొడిగించాలి

కల్లూరు (రూరల్): ఆర్టీఓ అధికారులు నిర్వహిస్తున్న ఎల్‌ఎల్‌ఆర్ మేళా తేదీలను పొడిగించాలని ఆర్టీఓ జగదీశ్వర్‌రావు, సూపరింటెండెంట్ శ్రీనివాసరావును ఏపీ ఆటో డ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు గణేష్, రామ్‌నాయక్, నగర సహాయ కార్యదర్శి నాగరాజు, ఆటో కార్మికులు కోరారు. శుక్రవారం ఆర్టీఓ కార్యాలయంలో ఆర్టీఓ జగదీశ్వర్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు.

సంక్షిప్తం

ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల

కర్నూలు(అగ్రికల్చర్): అగ్ని ప్రమాదంలో దగ్ధమైన చెరకు తోటకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేసింది. 2016 మార్చి 30న కౌతాళం మండలంలోని కామవరంలో గాండ్ల రామలింగప్పకు చెందిన సర్వే నెంబరు 434లోని 1.88 హెక్టార్లలోని చెరకు తోట అగ్ని ప్రమాదం భారిన పడి దగ్ధమైంది. దీనిని ప్రకృతి వైపరిత్యంగా పరిగణించి ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలని అప్పట్లో జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి, డిజాస్టర్ మేనేజ్‌మెంటుకు నివేదిక పంపారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం దగ్ధమైన చెరకు తోటకు రూ.28200 ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

రేపు రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

కర్నూలు (న్యూసిటీ): స్థానిక పెద్దమార్కెట్ సమీపంలోని మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో ఈనెల 20వ తేదీన ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ ఎం. అనిల్ కుమార్ తెలిపారు. లక్ష్మీ నరసింహస్వామి, లక్ష్మీదేవికి క్షీరాభిషేకం చేస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

కల్లూరు (రూరల్): ఎస్సీ, ఎస్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని పదవి నుంచి బర్తరఫ్‌చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నగర అధికార ప్రతినిధి కె.వెంకటస్వామి శుక్రవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌పై ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

మసీదుల బ్యాంకు ఖాతా నంబర్లు ఇవ్వండి

కర్నూలు (రాజ్‌విహార్): మసీదుల్లో పనిచేసే పేష్ ఇమాం, మౌజన్‌లకు గౌరవ వేతనాలు కావాలంటూ దరఖాస్తు చేసుకున్న నిర్వాహకులు ఆయా మసీదుల బ్యాంకు ఖాతా నంబర్లు తెచ్చివ్వాలని జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ అలీమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే దరఖస్తు చేసుకున్న వాటిలో కర్నూలు, ఆదోని, నంద్యాల డివిజన్లలోని 100కు పైగా మసీదుల బ్యాంకు ఖాతా నంబర్లు రాలేదన్నారు. వీటిని ఈనెల 21లోగా తెచ్చివ్వాలని కోరారు.

కర్నూలు స్టాక్ పాయింట్ ఇన్‌చార్జ్‌గా ఉషారాణి

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు సివిల్ సప్లయ్ స్టాక్ పాయింట్ ఇన్‌చార్జ్‌గా ఉషారాణి నియమితులయ్యారు. ఇప్పటి వరకు రెవెన్యూ శాఖకు చెందిన డిప్యూటీ తహసీల్దారు జయన్న స్టాక్ పాయింట్ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. కొందరు డీలర్లు బెదిరింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో ఆయన తప్పుకున్నట్లు సమాచారం. దీంతో ఆయన స్థానంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉషారాణిని నియమించారు.

20న పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం

కర్నూలు సిటీ: ఈ నెల20వ తేదీన పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.కరుణానిధి మూర్తి, భార్గవరామయ్య, లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సమావేశం నంద్యాల్లో జరుగుతుందని, జిల్లాలోని సభ్యులందరూ హాజరుకావాలన్నారు.

21న పుస్తకావిష్కరణ

కర్నూలు సిటీ: హిందూ ముస్లిం సమైక్యత గురించే తెలియజేసే బటావ్రా పుస్తకాన్ని ఈనెల 21న ఆవిష్కరించనున్నట్లు డా.అబ్దుల్ హాక్ ఉర్దూ యూనివర్సిటీ వీసీ ముజఫర్ అలీ తెలిపారు. శుక్రవారం వీసీ తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పుస్తక ఆవిష్కరణకు హైదరాబాద్ వర్సిటీ వీసీ అప్పారావు, దుబాయ్‌కి చెందిన అపెక్స్ కంపెనీల చైర్మన్ ఎస్.పి సింగ్ ఒబెరాయ్ తదితరులు హాజరవుతారన్నారు.

శివ లింగానికి అభిషేకం

కల్లూరు: కల్లూరులోని శ్రీఈశ్వరవీరభద్ర స్వామి దేవాలయం నందు శ్రీస్వామి వారి జన్మనక్షత్రమైన అరుద్ర నక్షత్ర ప్రత్యేక పూజలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం, అన్నాభిషేకం జరిగాయి. అనంతరం స్వామి వారికి మహా మంగళహారతి ఇచ్చారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయతి సమితి అధ్యక్షులు చంద్రశేఖరప్ప, ఆలయ అర్చకులు రాఘవేంద్ర, చెన్న కేశవస్వామి ఆలయ అర్చకులు శేషశాయి, సి వి మహేశ్వరప్ప, నవీన్‌కుమార్, శంకరయ్య, లక్ష్మయ్య, శేషు, చంద్ర, పాల్గొన్నారు.

సాక్షి
కర్నూలు | శనివారం | ఆగస్టు | 19 | 2017

Portal Updates:
www.sakshieducation.com
➔ ANU: LL.B. (3 & 5 Years) April 2017 Regular Exam Results
➔ Executive PG Programme in Management 2018 at IIM Bangalore
➔ IBPS PO/MT 2017 Prelims Material, Online Practice Tests

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.





మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)

2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి

3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
3) శశిశేఖర్ వెంపటి
4) అశోక్ కుమార్ టాండన్

4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
1) అమెరికా 2) జపాన్
3) భారత్ 4) సింగపూర్

5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
1) నైజీరియా 2) ఇథియోపియా
3) ఈజిప్ట్ 4) అల్జీరియా

6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
1) రిలయన్స్ కేపిటల్
2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
4) బజాజ్ కేపిటల్

7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
2) వీసా 3) మాస్టర్ కార్డ్
4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్

8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
1) గంగ 2) గోదావరి
3) నర్మద 4) బ్రహ్మపుత్ర

9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
4) జాతీయ సాంకేతిక దినోత్సవం

10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
1) శ్రీనివాస్ కులకర్ణి
2) సందీప్ చక్రబర్తి
3) సోమ్‌నాథ్ భరద్వాజ్
4) తను పద్మనాభన్

11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్

12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
1) అక్షరాస్యత దశాబ్ది
2) జీవ వైవిధ్య దశాబ్ది
3) పేదరిక నిర్మూలన దశాబ్ది
4) నిరాయుధీకరణ దశాబ్ది

13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా

14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ

15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) ఫ్రాన్స్ 2) జర్మనీ
3) కెనడా 4) జపాన్

16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
3) హరియాణా 4) పంజాబ్

17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
3) అమూల్ థాపర్
4) వివేక్ మూర్తి

18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
1) చైనా, జపాన్
2) మాల్దీవులు, ఫ్రాన్స్
3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే

19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్

20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
3) విప్రో 4) ఇన్ఫోసిస్

21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) సునయన సింగ్ 2) మీరా కుమార్
3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి

22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) రాంశంకర్ కథేరియా
2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
4) యోగేంద్ర పాశ్వాన్

23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
1) ఫ్రాన్స్ 2) ఇటలీ
3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్

24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
1) కేరళ హైకోర్టు
2) అలహాబాద్ హైకోర్టు
3) గుజరాత్ హైకోర్టు
4) రాజస్థాన్ హైకోర్టు

25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
3) స్వీడన్ 4) పోలాండ్

26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
1) 7.1 2) 7.5
3) 8.1 4) 8.2

27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
1) చైనా 2) అమెరికా
3) జర్మనీ 4) మెక్సికో

28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
1) ఫ్రాన్స్ 2) యూకే
3) జపాన్ 4) రష్యా

29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
1) కెనడా 2) అర్జెంటీనా
3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్

30. 2017 జూన్ 1న 18వ భారత్ – రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
3) సెయింట్ పీటర్స్‌బర్గ్
4) ఎకాతెరిన్‌బర్గ్

31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
3) కొలంబియా 4) పెరూ

32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
3) కావ్య శివశంకర్
4) మీరా దెథియా

33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
1) పెంటేల హరికృష్ణ (భారత్)
2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
4) డింగ్ లీరెన్ (చైనా)

34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
1) బెంగళూరు ఎఫ్‌సీ
2) మోహన్ బాగాన్
3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ

35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
3) భారత్ 4) ఆస్ట్రేలియా

36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
1) విరాట్ కోహ్లీ
2) రవిచంద్రన్ అశ్విన్
3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార

37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
1) నేపాల్ 2) భారత్
3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక

38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) సెబాస్టియన్ వెటెల్
2) కిమీ రైకోనెన్
3) లూయిస్ హామిల్టన్
4) నికో రోస్‌బర్గ్

39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
1) చైనా 2) ఇండోనేసియా
3) దక్షిణ కొరియా 4) భారత్

40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫి అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేడ్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

కర్నూలు | శనివారం | ఆగస్టు | 19 | 2017 సాక్షి

The synonym of Evidence is:

K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



చెరువులు నింపే ప్రతిపాదన తెరచాటుకు

- హంద్రీనీవా నీటితో 106 చెరువులు నింపేందుకు ప్రతిపాదనలు
- విస్తరణ కంటే ముందే ప్రతిపాదించినా పక్కకు పెట్టిన ప్రభుత్వం
- ఈ ప్రాంత ప్రయోజనాలకు గండి కొట్టడంపై జిల్లా రైతుల ఆగ్రహం

కర్నూలు సిటీ:

వరుస కరువులతో సతమతమవుతున్న జిల్లా పశ్చిమ ప్రాంతానికి సాగు, తాగు నీరు అందించడం కోసం చేపట్టిన హంద్రీనీవా సుజల స్రవంతి ఫలాలు జిల్లా ప్రజలకు అందకుండా కుట్ర జరుగుతోంది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న హంద్రీనీవా ప్రాజెక్టును తెరపైకి తెచ్చిన సందర్భంలో ప్రతి పక్షంలో ఉన్న టీడీపీ తన పార్టీలోని తెలంగాణ నేతల ద్వారా అడ్డుకునేందుకు ఆందోళనలు చేసినా అప్పటి సీఎం వైఎస్సార్ ఏ మాత్రం వెనక్కు తగ్గకుండా హామీ మేరకు పనులు చేపట్టారు. ఈ కారణంగానే మహానేత మరణించే నాటికే మొదటి విడత పనులు 90 శాతం పూర్తయ్యాయి. ఆ తరువాత అధికారం చేపట్టిన వారు మిగతా పనులు పూర్తి చేశారు. ఇక సాగునీరు వస్తుందని రైతాంగం ఆశలు పెట్టుకున్న క్రమంలో 2014లో అధికారం చేపట్టిన చంద్రబాబు హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి పంట కాలువలు, డిస్ట్రిబ్యూటరీల పనులు చేపట్టకుండా జీఓలు జారీ చేయించారు.

తన స్వప్నమని డిప్యూటీ సీఎం కేఈ వెంటపడినా..

హంద్రీనీవా కోసం భూములు త్యాగం చేసిన ఈ ప్రాంత రైతులను కాదని సొంత నియోజకవర్గానికి నీరు అందించడం కోసమే హంద్రీనీవా విస్తరణ పనులు చేపట్టడంపై జిల్లా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలువ నీటితో చెరువులు నింపి ఆయకట్టుకు సాగునీటితో పాటు భూగర్భ జల పెంపునకు చర్యలు చేపట్టాలని ప్రతిపక్ష పార్టీలు చేసిన డిమాండ్ మేరకు డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి చొరవ తీసుకుని 106 చెరువులు నింపేందుకు మొదట రూ. 879 కోట్లతో ప్రతిపాదనలు చేయించారు. ఆ తరువాత రూ. 551 కోట్లకు తగ్గించారు. ఈ ప్రతిపాదనలపై గతేడాది సెప్టెంబరు 02వ తేదీన ఆలూరు మండలం ఆరికెరలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన సీఎం వెంటనే పనులు చేపట్టేందుకు రూ. 250 కోట్లు మంజూరు చేస్తున్నట్లు బహిరంగ సభలో జనం సాక్షిగా ప్రకటించారు. చెరువులను నీటితో నింపడమనేది తన స్వప్నమని, అరికెరలో హామీ మేరకు ఈ ప్రతిపాదనపై స్పందించాలని డిప్యూటీ సీఎం కేఈ కేష్ణమూర్తి సీఎం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రస్తుతం ఆ ప్రతిపాదనలు అవసరం లేదనే ధోరణిలో సీఎం మాట్లాడడడంతో డిప్యూటీ సీఎం కొంత అసంతృప్తితో వెనుదిరిగినట్లు చర్చ జరుగుతోంది. పార్టీలో అత్యంత సీనియర్ నేత పరిస్థితే ఇలా ఉంటే మిగతా నాయకుల పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

వైఎస్సార్ హయాంలో శ్రీకారం..

రాయల సీమ ప్రాంత కరువుకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా 2005లో అప్పటి సీఎం వైఎస్సార్.. హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి శ్రీకారం చూట్టారు. ఈ కాల్వ కింద కర్నూలు, కడప, అనంతపురం చిత్తూరు జిల్లాల్లోని 6.23 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాలన్నది లక్ష్యం. జిల్లాలో హంద్రీనీవా ప్రధాన కాల్వ నుంచి 16 అలైన్‌మెంట్లు గుర్తించి వాటి ద్వారా పత్తికొండ, డోన్, ఆలూరు, పాణ్యం, కోడుమూరు నియోజకవర్గాల్లోని 13 మండలాలకు చెందిన 106 చెరువులను నింపేందుకు గతేడాది రూ. 879 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. అయితే అధిక రేట్లకు ప్రతిపాదనలు చేశారని సాక్షి వరుస కథనాలు ప్రచురించడంతో చివరికి రూ. 551 కోట్లకు కుదించారు. అయితే కాల్వ విస్తరణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చి చెరువులు నింపే ప్రతిపాదనను అటకెక్కించడంతో ఇక్కడి రైతాంగం ప్రయోజనాలపై నీళ్లు చల్లినట్లయింది.

హంద్రీనీవా విస్తరణ పనుల దృశ్యం



ప్రతిపాదనలు పండితే..

హంద్రీనీవా కింద జిల్లాలో 80 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించాల్సి ఉంది. చెరువులు నింపే ప్రతిపాదన కార్యరూపం దాల్చితే కొత్తగా 40 వేల ఎకరాలకు సాగునీటి వసతి లభిస్తుంది. పరోక్షంగా భూగర్భ జల మట్టం పెరిగి ఎండిన బోర్లు, బావులు, కుంటల్లో నీరు వచ్చే అవకాశం ఉంది. పత్తికొండ, ఆలూరు, డోన్, కోడుమూరు, పాణ్యం నియోగకవర్గాల్లోని 14 మండలాల ప్రజల తాగు, సాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

ప్రభుత్వానికి ప్రతిపాదించాం..

హంద్రీనీవా కాలువ నుంచి 106 చెరువులకు నీరు నింపేందుకు రూ. 551 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపాం. అయితే ప్రభుత్వం డీపీఆర్ తయారు చేయాలని సూచించింది. కొత్త ఎస్ఎస్ఆర్ ప్రకారం తయారు చేయాల్సి ఉంది. పక్కకు పెట్టిన విషయం గురించి తెలియదు.

– ఎస్.చంద్రశేఖర్ రావు,
జల వనరుల శాఖ పర్యవేక్షక ఇంజినీర్

కారుణ్య నియామకాలకు విద్యార్హత సడలింపు

కర్నూలు(అగ్రికల్చర్): కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు ఇచ్చేందుకు విద్యార్హతను ప్రభుత్వం సడలించిందని జిల్లా నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వీసీహెచ్ వెంగళరెడ్డి, జవహార్‌లాల్ తెలిపారు. గతంలో ఇంటర్ కనీస విద్యార్హతగా ఉండేదని, ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి డిగ్రీకి పెంచారని తెలిపారు. గతంలో మాదిరిగానే ఇంటర్ విద్యార్హతగా నిర్ణయించాలని ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం సడలింపు ఇచ్చిందన్నారు. ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఐదేళ్లలో డిగ్రీ పొందే విధంగా ఉత్తర్వులు ఇచ్చిందని వివరించారు.

శ్రీశైలంలో 41.20 మి.మీ. వర్షపాతం

శ్రీశైలం ప్రాజెక్ట్: ప్రాజెక్ట్ పరిసరప్రాంతాల్లో గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. 41.20 మి.మీ. వర్షపాతం నమోదైంది. ప్రస్తుతం జలాశయంలో 20.4918 టీఎంసీల నీరు నిల్వ ఉండగా నీటి మట్టం 780.30 అడుగులుగా నమోదైంది.

ఈరన్న స్వామి హుండీ లెక్కింపు

కౌతాళం: శ్రావణ మాస ఉత్సవాల సందర్భంగా నాల్గో గురువారం ఉరుకుంద ఈరన్న స్వామికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలను శుక్రవారం లెక్కించారు. రూ. 31,40,030 నగదు, 8కిలోల వెండి లభించింది.

కాన్వకేషన్ దరఖాస్తుకు గడువు పొడిగింపు

కర్నూలు(ఆర్‌యూ) : రాయలసీమ యూనివర్సిటీ రెండో కాన్వకేషన్‌కు దరఖాస్తు గడువు పొడిగించారు. వర్సిటీ రెండో కాన్వకేషన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 20వ తేదీన ఆఖరు తేదీ ఉండేది.విద్యార్థుల కోరిక మేరకు ఈనెల 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు రిజిస్ట్రార్ అమర్‌నాథ్ తెలిపారు.

పోలింగ్‌లో పొరపాట్లకు తావివ్వొద్దు

కలెక్టర్ సత్యనారాయణ





శిక్షణకు హాజరైన పీఓలు, ఏపీఓలు, (ఇన్‌సెట్) మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(అగ్రికల్చర్): నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణపై సమగ్రంగా అవగాహన పెంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో ప్రీసైడింగ్ అధికారులు(పీఓ), ఏపీఓలకు రెండో దఫా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియను ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండా అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. ఓటరు పోలింగ్ కేంద్రంలో ప్రవేశించిన వెంటనే ఓటర్ల జాబితాలో పేరు పరిశీలించడం, ఇండెల్బుల్ ఇంక్ మార్క్ చేయడం, రహస్య ఓటింగ్ కంపార్టుమెంటులో ఈవీఎంలో బటన్ నొక్కడం తదితర వాటిపై సిబ్బంది దృష్టి సారించాలన్నారు. పోలింగ్‌కు గంట ముందు అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలని తెలిపారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్‌తో పాటు వీవీపీఏటీలను కూడా శిక్షణలో సూచించిన విధంగా అమర్చుకోవాలని తెలిపారు. ఓటరు రహస్య కంపార్టుమెంటులోకి వెళ్లినపుడు సిబ్బంది ఎవ్వరు వెళ్లరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో జరిగిన అన్ని అంశాలను ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు డైరీలో నమోదు చేయాలని వివరించారు. పోలింగ్ కేంద్రంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత సమాచారాన్ని సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వారు స్పందించకపోతే రిటర్నింగ్ అధికారికి తెలియపరచాలన్నారు. శిక్షణ అనంతరం పీవోలకు పరీక్ష పెట్టారు. పోలింగ్‌లో ఏర్పడే సమస్యలు ఉత్పన్నమైతే ఏ విధంగా పరిష్కరించుకుంటారు అనే దానిపై ప్రశ్నలు ఇచ్చి సమాధానాలు రాయించారు. సరిగా సమాధానాలు రాయని వారికి మరో సారి పోలింగ్ నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుడు హిమాన్సు జ్యోతి చౌదరి, వ్యయపరిశీలకుడు ముకాంబికేయన్, జేసీ, ఉప ఎన్నిక రిటర్నింగ్ అధికారి ప్రసన్నవెంకటేష్, జెడ్పీ జడ్పీ సీఇఓ ఈశ్వర్, కర్నూలు ఆర్‌డీఓ హుసేన్‌సాహెబ్, సెక్టోరల్ అధికారులు, రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూలో నియామకాలు అక్రమాలే

- వారిని తక్షణమే తొలగించాలి
- తేల్చిచెప్పిన హైకోర్టు

కర్నూలు(ఆర్‌యూ) : రాయల సీమ యూనివర్సిటీలో అక్రమ నియామకాలు నిజమేనని హైకోర్టు తేల్చి చెప్పింది. కాంట్రాక్టు టీచింగ్ అసిస్టెంట్ పోస్టులకు గత మే నెల 12వ తేదీన ఆర్‌యూ అధికారులు తల, తోక లేని నోటిఫికేషన్ ఇచ్చారు. అందులో పోస్టుల ఖాళీ వివరాలు, రిజర్వేషన్, రోస్టర్ పాయింట్లు ఏమాత్రం పేర్కొనకుండా జారీ చేయడం పాఠకులకు విదితమే. ఇష్టమొచ్చినట్లు ఇంటర్వ్యూలు నిర్వహించి తారాస్థాయిలో అవినీతికి పాల్పడి, అర్హులైనవారిని తొలగించారు. తమకు అనుకూలమైన వారిని నియామక ఉత్తర్వులిచ్చారని అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన, నిరసనలు చేపట్టారు. కొంతమంది హైకోర్టును ఆశ్రయించడంతో నోటిఫికేషన్‌ను రద్దు చేసినట్లు ఈనెల 4వ తేదీనే కోర్టు పేర్కొంది. అయితే శుక్రవారం నియామకాలన్నీ అక్రమాలని, తక్షణమే నాలుగు వారాల్లోగా జీవో ఎంఎస్ నెం.33, తేదీ 30–06–2017 ప్రకారం శాశ్వత ఉద్యోగులను నియమించాలని ఉత్తర్వులు జారీ చేసింది. సెక్రటరీ, స్టేట్ గవర్నమెంట్ ఆఫ్ కర్ణాటక వర్సెస్ ఉమాదేవి అనే కేసులో సుప్రీం కోర్టు తీర్పు మేరకు హైకోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అంతేకాక రాయలసీమ యూనివర్సిటీ పిటిషన్‌ను సస్పెండ్ చేసింది.